ANDHRA JYOTI, Vijayawada Regd. No. 173 ఉదయం ★★ Telephone: 1343

చందారేట్లు

	మామూలు	రాయితీ
	రూ. నయా పై	రూ. నయా పై
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

కార్యదర్శి వారికి,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

120512

ప్రాసెస్ బ్లాకులు
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 4 :: సంచిక 330 | విజయవాడ, జూన్ 2, 1964 మంగళవారం | 6 పేజీలు :: 8 నయాపైసలు

కొత్త నాయకుడుగా శ్రీ లాల్ బహదూర్ ఎన్నిక ఖాయం

కాంగ్రెసు అధ్యక్షుని సంప్రతింపుల సరళిపై ఢిల్లీ రాజకీయవర్గాల భావన

శ్రీ కామరాజ్ సూచనకు కట్టుబడి వుండాలని ఆంధ్ర ఎం. పి. ల నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 1—

శ్రీ నెహ్రూ వారసునిగా పార్లమెంటులో కాంగ్రెసు పార్టీ నాయకునిగా శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని ఏకగ్రీవంగా ఎన్నుకొనడం ఇపుడు దాదాపు ఖాయమైనట్టుగా ఇక్కడ లాబీల లోను, కాంగ్రెసు అధిష్ఠాన వర్గాలలోను వ్యక్తం అవుతున్న సూచనల ద్వారా తెలియవస్తున్నది.

అశోక్ రోడ్డునగల తన నివాసగృహంలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ విధి విరామంలేని సంప్రతింపులను నేటి ఉదయం నుంచి తిరిగి ప్రారంభించారు. ఆయన నివాస గృహానికి పార్లమెంటుసభ్యులు, రాష్ట్ర ముఖ్య మంత్రులు, కాంగ్రెసు పార్టీ ప్రముఖ నాయకులు, వస్తూనే వున్నారు. వారందరితోను కాంగ్రెసు అధ్యక్షులు సంప్రతింపులు జరుపుతున్నారు. నేటి రాత్రితో కాంగ్రెసు అధ్యక్షుడు పార్లమెంటు సభ్యులతో సాగించే సంప్రతింపుల కార్యక్రమం ముగియవచ్చునని అంటున్నారు. ఢిల్లీ విదేశ కొత్త నాయకుని ఎన్నిక విషయంలో క్యాబినెట్ మంత్రులలోను, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులలోను సంప్రతింపులు సాగిస్తారు.

కాంగ్రెసు అధ్యక్షుని విన్న కలుసుకొన్న వారిలో ఈ క్రింది వారు వున్నారు.

శ్రీయుతులు రామ్ సుభగ్ సింగ్, సాదిక్ అలీ, మోహన్ లాల్ సుఖాడియా, ఫక్రుద్దీన్, ఎస్. కె. పాటిల్, సంజీవయ్య, అతుల్య ఘోష్, (వర్కింగ్ కమిటీ సభ్యులు), కె. బి. హెగ్డే, ఆర్. శంకర్, డి. పి. మిశ్రా, శ్రీమతి సుచేత కృపలానీ, సి. సి. దేవ్, బల్వంతరాయ్ మెహతా, బి. పి. చాలిహా, భక్తవత్సలం, వి. పి. నాయక్, బిరేన్ మిత్ర (ముఖ్య మంత్రులు). వి. కె. కృష్ణమేనన్, సి. టి. కృష్ణమాచారి. రఘునాథ సింగ్, అజిత్ ప్రసాద్ జైన్, జి. ఎస్. పతక్, పంచజారీ, బారిష్టర్ సర్దార్ దర్బారాసింగ్, బ్రిష్‌భాన్, ఎస్. ఎన్. మిశ్రా, అర్జున్ అరోరా, భక్తదర్శన్, హుమయూన్ కబీర్.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ నిన్న దాదాపు వందమందికి పైగా పార్లమెంటు సభ్యులతో, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులతో దాదాపు అందరిని కొత్త నాయకుని ఎన్నిక విషయంలో వారి వారి అభిప్రాయాలను తెలుసుకొనడానికి సంప్రతింపులు జరిపారు. రాష్ట్రాల ముఖ్య మంత్రులు కూడా శ్రీ కామరాజ్‌తో చర్చలు జరిపారు.

నేడు కాంగ్రెసు అధ్యక్షులు మరొక మూడు వందల మంది పార్లమెంటు సభ్యులతో సంప్రతింపులు జరపగలరని అంటున్నారు.

తాను కలుసుకొని సంప్రతించాలని నిర్ణయించిన కాంగ్రెసు పార్లమెంటు సభ్యులతోనే కాంగ్రెసు అధ్యక్షులు సంప్రతింపులు జరపవలసినదిగా కోరినప్పటికీ, శ్రీ కామరాజ్ పార్టీ కొత్త నాయకుని విషయమై తమ అభిప్రాయాలను తెలియజేయగోరిన పార్లమెంటు సభ్యుల నందరిని కలుసుకుంటున్నారు.

కొత్త నాయకుని విషయంలో ఏకాభిప్రాయం కుదిరేటందుకు కాంగ్రెసు అధ్యక్షునికి అధికారాలున్నట్టు వర్కింగ్ కమిటీ నిర్ణయించినప్పటి నుంచి తీర్థయాత్రలాగా కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు, ఇతర కాంగ్రెసు నాయకులు శ్రీ కామరాజ్ నివాస గృహానికి వస్తున్నారు.

కొత్త నాయకుని ఎన్నిక విషయంలో బహిరంగంగా పోటీ జరగడం వల్ల శ్రీ కామరాజ్‌ను కలుసుకున్న వారిలో అధిక సంఖ్యాకులు తమ విముఖతను వ్యక్తం చేసినట్టు అధ్యక్షునికి సన్నిహితంగా వుంటే వర్గాల ద్వారా తెలియవచ్చింది. నెహ్రూ వారసునిగా ఎవరు వచ్చినప్పటికీ ఆయన విధానాలను, ఆయన ఆదర్శాలను సమర్థించే విషయంలో ప్రతిభ పొందినవారు రావాలనే అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.

పార్టీ నాయకత్వానికి పోటీ చేయాలని ఉద్దేశించిన అధ్యక్షుల తరఫున వారిని బలపరచే వారి ప్రచారం దాదాపు అగిపోయింది.

(మిగతా 2 వ పేజీలో)



ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో 29 వ తేదీన జరిగిన అఖిలపక్ష బహిరంగ సభలో ప్రధాని నందా ప్రసంగిస్తున్న దృశ్యం

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడలో సోమవారం నాడు గరిష్ఠ ఉష్ణోగ్రత 114 ఫారెన్‌హైట్ డిగ్రీలు వున్నది.

చైనా సామ్రాజ్య విస్తరణ యత్నం

నిరోధించడమే అమెరికా లక్ష్యమని శ్రీ రస్క్ వివరణ

హైదరాబాద్, జూన్ 1—అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న ఇక్కడ [illegible] ఉత్తర వియత్నాంలు, స్వాధీనం చేసుకోగోరి అమెరికా [illegible] దు. [illegible] సమయ చెప్పా [illegible] కి



[illegible] రాగోరే బర్మా భారతీయులకు పూర్తి సౌకర్యాల కల్పన

—లోకసభలో ఉపమంత్రి హామీ

న్యూఢిల్లీ, జూన్ 1—

బర్మా నుంచి స్వదేశానికి తిరిగి రాగోరుతున్న భారతీయు లందరికి తగిన రీతిని ప్రభుత్వం తోడ్పడగలదని నేడు లోకసభలో విదేశ వ్యవహారాల ఉప మంత్రి శ్రీ దినేష్ సింగ్ తెలియజేశారు.

స్వదేశానికి తిరిగి రాగల బర్మా భారతీ సంఖ్యను ఇదమిత్థంగా తెలియజేయడం కష్టం కాదని. కాని అది లక్షలో వుంటుందని ఆయన తెలిపారు.

బర్మాలో భారతీయుల స్థితిగతులపై నేడు సభలో సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. దాదాపు 20 మంది సభ్యులు ఈ సమస్యపై ప్రశ్నలు అడిగారు.

శ్రీ దినేష్ [illegible] సంభాషణలో శ్రీ పి. కె. [illegible] పాటిల్, షాపులు [illegible] ఆంధ్ర, [illegible] బర్మానుంచి [illegible] చర్చారని, [illegible] పాలు తెలి [illegible] లోన కలత్తా, రంగూన్ [illegible] సంఖ్యను వెంచనున్నారన్న [illegible] రంగూన్, ఏ రాష్ట్ర వున్న [illegible] ఇదాను లేపుల మధ్య అవసరంగా [illegible] నెలలు కూడా తిరగగలవని [illegible] అంకెలు లేవని. కాని, [illegible] లను పూర్తి చేయవ [illegible] గని [illegible] స్వదేశానికి తిరిగి రానాశనే [illegible] గ్రామ [illegible] గ్రామాలను [illegible] ఇండియాకు తిరిగి వస్తున్న బర్మా భారతీయులు [illegible] చేసే [illegible] రాదానికి, త్వరిత గతిని ఏర్పాట్లు జరపడం, [illegible] చేసిన అప్పులకు సత్వరపరిహారం చెల్లించడం, ఇండియాకు అప్పులను బదిలీ చేయడం వంటి విషయాల గురించి బర్మా ప్రభుత్వంతో కూడా సంప్రతింపులు జరుపుతున్నదని [illegible] తెల్పారు.

[illegible] దానికి కారణము దీర్ఘకాలం [illegible] రాయబార కార్యాలయంలో భారతీయులకు చెందిన నగలను దోపిడీలను తీసివేసినట్టు శ్రీ దేవ్ కు శ్రీ దినేష్‌సింగ్ తెలిపారు.

బర్మానుంచి తిరిగి వస్తున్న భారతీయుల సమస్యల గురించి విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ గుంటేలియా బర్మాప్రభుత్వంతో చర్చలు జరిపారని [illegible] అన్నారు.

బర్మా భారతీయుల [illegible] అధ్యయనం కాలేదని. అది [illegible] శ్రీ [illegible] సమాధానంగా శ్రీ దినేష్ సింగ్ చెప్పా [illegible] ఇండియాకు తిరిగి వస్తున్న బర్మా [illegible] అంకెలు లేవని. కాని, [illegible] యలుచేసే [illegible] గని [illegible] నుంచి [illegible] తిరిగి [illegible] వెళ్లి [illegible] నుంచి [illegible] ఇండియాకు [illegible] ప్రతి [illegible] సంఖ్యను [illegible] చేయడం [illegible] సేకరించడం [illegible] వీలుగా [illegible]

కౌన్సిల్ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

హైదరాబాద్, జూన్ 1 — ఆంధ్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు నియోజకవర్గం నుంచి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు జరుగుతున్న ఎన్నికలో పోటీ చేయడానికి కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించే నిమిత్తం జూన్ మూడవ తేదీన ఇక్కడ సమావేశం కావలసిన ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ కమిటీ అదే రోజున ఢిల్లీలో సమావేశ మవుతుందని నేడిక్కడ ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయం వారు ప్రకటించారు.

మొత్తం కొమ్మిది మందితో కూడిన ఈ కమిటీలో నలుగురు సభ్యులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రస్తుతం ఢిల్లీలోనే వున్నారు.

ఈ కమిటీలో సభ్యుడైన శ్రీ పి. వి. జి. రాజు కండీషన్‌లో అస్వస్థతతో వున్నారు.

మిగిలిన నలుగురు సభ్యులు వీరు: శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ వి. బి. రాజు శ్రీ జె. వి. నరసింగరావు, శ్రీ జనిరెడ్డి. వీరికి కార్యక్రమంలో మార్పును తెలియపరచారు. వీరు మూడవ తేదీకి ఢిల్లీ చేరుకొనవచ్చు.

నామినేషన్‌లు దాఖలు చేయడానికి చివరి తేదీ జూన్ 12. పోలింగ్ జూన్ 27.

దేశంలో చక్కెర సరఫరా పరిస్థితి

అతి త్వరలో మెరుగు పడగలదని రాజ్యసభలో మంత్రి శ్రీ థామస్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 1—

దేశంలో చక్కెర సరఫరా పరిస్థితి మరి కొద్దిరోజులలోనే మెరుగు పడగలదని కేంద్రఆహార, వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

రాజధానిలోని చక్కెర కొరతపై సభ్యులు తెలిపారు. అవసరమైతే చక్కెర నిల్వలపై నిబంధనలను మరింత కట్టుదిట్టం చేయగలమన్నారు.

చక్కెర కొరత తీవ్రంగా వున్న దని, వ్యాపారులు బ్లాక్ మార్కెట్‌లో విరివిగా విక్రయిస్తున్నారని [illegible] మాట్లాడుతూ చక్కెరను [illegible] సరఫరా చేయడంలో ప్రధాన [illegible] టోకు, చిల్లర వ్యాపారులపై కలదని [illegible] వ్యాదుచేశారు [illegible] పై రెండు గంటల [illegible] తీర్మానం [illegible]

లోకసభలో 19 వ సవరణ బిల్లుపై చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 1—

లోకసభలో నేడు వివాదాస్పదమైన రాజ్యాంగం 19 వ సవరణ బిల్లుపై చర్చ ప్రారంభమైంది.

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన భూ సంస్కరణల చర్యలు కోర్టుల తీర్పుల ఫలితంగా చెల్లకుండాపోయే ప్రమాదాన్ని తొలగించడం ఈ బిల్లు లక్ష్యం.

ఈబిల్లు ప్రకారం రైత్వారీ భూములకు వర్తించే విధంగా "ఎస్టేట్" పదనిర్వచనాన్ని కూడా విస్తృతం చేయడానికి అవకాశం కలుగుతున్నది.

తగినంత మెజారిటీ లేనికారణంగా కిందటి సమావేశంలో ఈ బిల్లును చర్చించే ప్రయత్నం విఫలమైంది.

ఈ బిల్లునన్యాయశాఖ మంత్రి శ్రీ అశోక్ సేన్ చర్చకు ప్రవేశపెడుతూ, ఈ బిల్లు రాజ్యాంగం 17 వ సవరణ బిల్లు రూపంలో లోగడ సమగ్రంగా చర్చించినట్టిదేనని తెలిపారు.

కేవలం సాంకేతిక కారణాలపై ఈ బిల్లును తిరస్కరించడానికి చేసిన ప్రయత్నం విఫలమైందని, కావున దానిలోగడ వివరించిన అంశాలనుబట్టి పునరుద్ఘాటించవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

కొన్ని రాష్ట్రాలలో భూసంస్కరణలను అడ్డుకునే దురుద్దేశంతో ఎదుర్కొన్న చిక్కులన్నింటిని గుర్తించడమే ఈ బిల్లు ప్రధాన లక్ష్యమని శ్రీ సేన్ ఉద్ఘాటించారు.

తటస్థ ప్రాంతంగా లువాంగ్ ప్రజాంగ్

వియన్‌టియన్, జూన్ 1— లావోస్ రాజధాని దర్చలు ప్రారంభం కావడానికి ముందుగా లువాంగ్ ప్రజాంగ్‌ను తటస్థ ప్రాంతంగా ప్రకటించాలన్న సరళను సూపా నోవాంగ్ పునరుద్ఘాటించినట్టు తెలియవచ్చింది.

ఒక పక్షం రోజుల క్రితం పథేట్ లావో రాజ్యాల ప్రతినిధులు తొలిసారిగా జరిపిన చర్చలలో నాయకుడు ఈ కారులు ప్రకటించాడు.

సరిహద్దు వివాదం:

కొలంబో సూచనల ప్రాతిపదికపై చర్చలు

పెకింగ్ ప్రకటనలు ప్రోత్సాహకరంగా లేవని లోకసభలో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 1—

కొలంబో ప్రతిపాదనలు ప్రాతిపదికపై చర్చలు ప్రారంభించడానికి పెకింగ్ చేస్తున్న ప్రకటనలు ఏ మాత్రం ప్రోత్సాహకరంగా లేవని లోకసభలో పోర్టుఫోలియో లేని మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తెలియజేశారు.

ఇటీవల నవచైనా వార్తాసంస్థ చేసిన ప్రకటన చైనీస్ ప్రభుత్వ వైఖరికి ప్రతిబింబం కాగలిగిన పక్షంలో కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడంలో గాని, ప్రస్తుతం ఇండియాతో ప్రత్యక్ష సంప్రతింపులు ప్రారంభించటంలోగాని చైనాకు ఆసక్తిలేదని చెప్పవలసి వుంటుందని శ్రీ శాస్త్రి అన్నారు.

శ్రీ అర్.జి. డ్యూదే, [illegible] సభ్యులు వాళ్లలేవీసిన కాల్ [illegible] నానికి సమాధానంగా [illegible] శ్రీ శాస్త్రి ఈ విషయాన్ని [illegible]

అంతకుముందు విశేషవదార్థ మేర్పడ్డ సహాయమంత్రిణి శ్రీ [illegible] ప్రశ్నోత్తర సమయంలో [illegible] వివాద పరిష్కారానికి [illegible] గాని ఎట్టి సూచనలను చేయ [illegible] చెప్పారు.

శ్రీ నెహ్రూ అస్తమయం తర్వాత చైనీస్ వైఖరిలో ఎట్టిమార్పు అయినా - అది మంచికానివ్వండి, చెడుకు కానివ్వండి- కన్పించిన సూచనలు కలవా? అని. వారివైఖరి మరింత కఠినంగా వుండగల సూచనలు కన్పించిన పక్షంలో పరిస్థితి చెడుకొనడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదా అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

ఈ ప్రశ్న కేవలం ఊహాజనిత మైనదని చెబుతూ సమాధాన మివ్వడానికి శ్రీమతి మీనన్ నిరాకరించారు.

ఒక ప్రశ్నకు శ్రీమతి మీనన్ బదులు చెబుతూ, 1964 మే ఒకటవ తేదీనుంచి భారత భూభాగంపై చైనా దుర్మార్గమణలు జరపలేదని తెలిపారు.

నిన్నైనిక మండలంలో నైనికస్థావరాలు [illegible] వుండరావన్న ప్రాతిపదికపై చర్చలు జరపాలన్న సూచనను చైనీయులు తిరస్కరించారన్న వార్తను ప్రధాని దృష్టికి తీసికొనివస్తూ ప్రతిపాదించిన తీర్మానానికి సమాధానంగా శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తన ప్రకటన చేశారు.

నిన్నైనిక మండలంలో నైనిక స్థావరాలను ఉపసంహరించుకొనవలెననిసూచించడం కొలంబో ప్రతిపాదనల ప్రాతిపదికపై ప్రత్యక్ష చర్చలు జరపడానికి ఇండియా ప్రదర్శిస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకొనడానికేనని ప్రయత్నమేనని నవచైనా వార్తా సంస్థ అభివర్ణించినదని శ్రీ శాస్త్రి [illegible]

శ్రీ నెహ్రూ విదేశానికి పంపిన తుది సందేశం

కయిరో, జూన్ 1— భారత [illegible] శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ [illegible] ప్రాణహాని కలుగవచ్చు [illegible] లండన్‌లో జరిగే కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి హాజరై స్వదేశానికి తిరిగి వచ్చే సందర్భంలో తాను కయిరో సందర్శించ గలనని నెహ్రూ నాసర్‌కు పంపిన సందేశాన్ని పేర్కొన్నారని ఈ పత్రిక వెల్లడించింది.

అయితే, విషాదకరమైన [illegible] ఏమంటే వందేళ్ల నెహ్రూ [illegible] ఈ తుది సందేశం అయ్యిందన్నట్టుగా కన్నుమూసిన తర్వాత కయిరోకు చేరదమేనని ఈ పత్రిక పేర్కొన్నది.

దేశాన్ని ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యల పరిష్కారం

కార్మిక వర్గాలకు శ్రీ నెహ్రూ తుది సందేశం

న్యూఢిల్లీ, జూన్ 1—

భారతదేశం క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటున్నదని, సక్రమ పథంలో నిర్వహించబడే కార్మికోద్యమం వాటిని సముచిత రీతిలో ఎదుర్కొనవలసి వున్నదని శ్రీ నెహ్రూ భారతీయ కార్మిక వర్గాలకు ఇచ్చిన తుది సందేశంలో పేర్కొన్నారు.

ఈ పద్ధతులలో ఆందోళన కరమైన వైఖరి అవలంబించడంవల్ల ఎంతమాత్రం ప్రయోజనం లేదని. ప్రతి సమస్యను మనం [illegible] దృక్పథంతో పరిశీలించాలని ఆయన ఉద్ఘాటించారు.

మే 31, [illegible] ఒకటవ తేదీలలో హైదరాబాద్‌లో జరగవలసిన భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 15 వ వార్షిక మహాసభకు శ్రీ నెహ్రూ [illegible] నుంచి మే 24 వ తేదీన పంపిన సందేశాన్ని నేడిక్కడ విడుదల చేశారు.

శ్రీ నెహ్రూ నిర్యాణం దృష్ట్యా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభ వేళాన్ని వాయిదా వేశారు.

14 వస్తువులపై చట్టా వ్యాపారం నిషేధం

న్యూఢిల్లీ, జూన్ 1 — దేశమంతటా 14 రకాల వస్తువులపై చట్టా వ్యాపారాన్ని వెంటనే నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఈ వస్తువులలో వేరు శెనగ, వేరుశెనగ నూనె, అవగింజలు, నువ్వులు, ప్రత్తి తృణాలు మున్నగునవి కలవు.

ఈ వస్తువులపై చట్టా వ్యాపారం విషయంలో [illegible] వరకు చేసుకొన్న కాంట్రాక్టులను జూన్ ఒకటవ తేదీనగల మార్కెట్ రేట్లతో ముగించ [illegible] వారి. ప్రభుత్వ గెజిట్ [illegible] ఈమేరకు ప్రకటన చేయబడింది.

అరులక్షల [illegible] పాక్ శరణార్థులు

[illegible] నుంచి [illegible] ఎండుగట్టు చూడాలి. [illegible] కాన రోగి ఎడుగా ఉండకూడదు. [illegible] ధరించవచ్చు.

జనవరి- [illegible] లేదు, రాష్ట్రాలు మాత్రమే ఇండియాకు [illegible] కూడ లీసుకొన [illegible]

న్యూఢిల్లీ, జూన్ 1— [illegible] నుంచి [illegible] మే నెల నుంచి [illegible] వరకు [illegible] 620 మంది [illegible] ఇండియాకు వలస [illegible] తుడవాలి. [illegible] టింబర్ [illegible] లోక ప్రకటించారు. [illegible] ఎర్రదారాలే [illegible] 47. 900 [illegible] 20 వేలమంది [illegible] హిందువులు కలరని తెలిం [illegible] కాంటీనులకు [illegible] అవలు జరపడానికి అవసరం [illegible] అంటూ చేసే [illegible] ప్రభుత్వాలను కోరినట్టు కేంద్ర [illegible] శాఖామంత్రి శ్రీ మహావీర్ త్యాగి [illegible]

కిందటి శుక్రవారంనాడు [illegible] స్టేషన్ సమీపాన బొంబాయి [illegible] కిందపడి [illegible] మే 31 వ [illegible] వచ్చినట్టు [illegible]

1964 జూన్ 2 మంగళవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
వైశాఖ బహుళ సప్తమి
సప్తమి : తె॥ 4.35
రవిష్ట : సా॥ 4.30
వర్జ్యం: రా॥ 12.07 నుంచి 1.47 వరకు

1964 జూన్ 3 బుధవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
వైశాఖ బహుళ అష్టమి
అష్టమి : తె॥ 4.28
శతభిషం : సా॥ 5.29
వర్జ్యం : రా॥ 11.56 నుంచి 1.32 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

అలీన విధానం

శ్రీ నెహ్రూ మృతితో అలీన విధానం బలహీనం కాగలదట. క్రమంగా, అది అంతరించి పోవచ్చునట. ఇది ఇండొనీసియా ఉప విదేశాంగ మంత్రి శ్రీ సువితో విశ్వాసం. బహుశా ప్రెసిడెంట్ సుకర్నో విశ్వాసం కూడా కావచ్చు.

దీనికి కారణంగా ఆయన పేర్కొనే విషయాలివి : అలీన విధానం ప్రాకృష్టిమ సైనిక కూటాల ఫలితంగా ఏర్పడింది. ఇప్పుడు అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధం మూలంగా ప్రపంచంలో ఉద్రిక్తత సడలిపోయింది. అందుచేత అలీన విధానం ఆవశ్యకత కూడా తగ్గిపోతతప్పదు.

అలీన రాజ్యాల రెండవ శిఖర సభ ఈ యేడాదిలోనే [illegible] అదెక్కుంటే నష్టమని [illegible] అలాగే [illegible] పరీక్షల నిషేధం [illegible] సంవత్సరంలో, వచ్చే [illegible] జరుగనున్న రెండవ ఆఫ్రో-ఆసియన్ మహాసభే [illegible] నది. అలీన రాజ్యాలసభ ఆవశ్యకత ఇప్పుడు దాదాపు ఏమీ లేదని అది భావిస్తున్నది.

ఇండొనీసియా ఈ విధంగా [illegible] కానికి ప్రోత్సాహం, [illegible] ఖరిదో ఊహించడం కష్టం కాదు. అలీన విధానాన్ని కడచిన రెండేళ్ళుగా తూర్పార పడుతున్న చైనా ఒరవడినే ఇండొనీసియా పుణికి పుచ్చుకున్నది.

అలీన విధానాన్ని మొదటి సారిగా నిర్వచించి, రూపు రేఖలను దిద్దినవారు శ్రీ జవహర్ లాల్ నెహ్రూ అనే మాట నిజమే. కాని, అంత మాత్రాన ఆయనతోనే అది అంతరించనక్కరలేదు.

[illegible]తీయ ప్రపంచ యుద్ధానికి దాదాపు ఇండియా [illegible] రోజులలోనే [illegible] రెండు రాజ్యాలు [illegible] : ఎం.కాం. [illegible] : ఈ దిగువ [illegible] iii. ఎ.హిస్టరీ, [illegible] బాన్ని భాష మరియు సాహిత్యం, రమ vii. తెలుగు భాష [illegible] అంధ్రాపాలజీ, x. [illegible] : ఈ దిగువ [illegible] స్వాతంత్ర్యం [illegible] వెనుకబడిన [illegible] ఎం.ఎస్ సి. (జె) : ఏదిటి ? ఏదో అప్లయిడ్ ఫిజిక్స్, [illegible] అప్లయిడ్ [illegible] [illegible] సిద్ధంలో భాగ [illegible] పోస్టు-గ్రాడ్యుయేట్ : [illegible] వడమా ? మరొక ఈ దిగువ పేర్కొన్న [illegible] రైజ్రియర్ సిద్ధాంత ప్రమాణాన్ని [illegible] చేయడమా ? లేక, బి.ఎస్.సి. [illegible] తాలలోను సభ్యంగా పరిశోధన : [illegible] తమ అధికారిపృథ్వి [illegible] దృష్టిని కేంద్రీకరిం [illegible] దానికి అత్యంతావశ్య [illegible] శాంతి సౌమరస్యాలకు [illegible] చేయడమా : [illegible] మార్గాలు [illegible] నెహ్రూ [illegible]

యుద్ధపు విషఫలితాలను మొదటగా గుర్తించిన రాజనీతి వేత్తలలో ఆయన అగ్రగణ్యుడు. రమ విధానం తాటస్థ్యం కాదని, సైనికకూటాలతో ప్రమేయం లేకుండా, ఎప్పటి కప్పు డెదురయ్యే సమస్యల మంచి చెడ్డలను నిష్పాక్షికంగా విమర్శించుకొనే స్వతంత్ర విధానమని అయన చెప్పారు. అది తన వ్యక్తిగత విధానం కాదని, వెనుకబడిన దేశాలకు, ముఖ్యంగా ఇండియాకు ప్రస్తుతం అది వినా మరొక అనుసరణీయ మార్గం లేదనికూడా చెప్పారు. ఆఫ్రికా, ఆసియాలలో కొద్ది రాజ్యాలు మినహా కొత్తగా స్వతంత్ర మవుతున్న రాజ్యాలెన్నో ఆయన విధానాన్ని అనుసరించడం కంటె దాని విలువకు నిదర్శన మేమి కావాలి ?

శ్రీ సువితో చెబుతున్నట్టు ఇప్పుడు దాని విలువ తగ్గిపోయిందా ? అణ్వస్త్ర పరీక్షలపై నిషేధం కుదిరిన మాట నిజమే. కాని అది భూ గర్భంలో జరిగే పరీక్షల కింకా విస్తరించలేదు. అణ్వస్త్రాలకు కావలసిన పదార్థాల ఉత్పత్తిని తగ్గించుకొనడానికి అమెరికా, రష్యాలు అంగీకరించిన మాట నిజమే. కాని, ఇప్పటికే తయారైన అణ్వాయుధాలు అసంఖ్యాకంగా అలాగే వున్నాయి; వాటిని ప్రయోగించగల మిసైల్ సాధనాలుకూడా అలాగే వున్నాయి. ఉభయ రాజ్యకూటాల మధ్య ఉద్రిక్తతలు తగ్గినప్పటికి, [illegible] పరిష్కారం రావలసిన శ్రీ నెహ్రూ బెర్లిన్ మొదలైన [illegible] అలాగే [illegible] పరీక్షల నిషేధం [illegible] ఉద్రిక్తతలు [illegible] తున్న శ్రీ సువితో తమ మిత్రరాజ్యమైన చైనా, మాస్కో ఒప్పందాన్ని తీవ్రంగా గర్హించిన విషయం మరచిపోయినట్టున్నారు. కమ్యూనిజం వ్యాప్తికి అనుసరించవలసిన మార్గాల విషయమై చైనా రష్యాతో భేదించిన సంగతిని కూడా ఆయన ఎందుకు విస్మరించారో ?

అందుచేతనే, అలీన విధానం ఆవశ్యకత ఇంకా తీరలేదని మేము వాకొనడం. పరస్పర వ్యతిరేకమైన సైనిక కూటాలున్నంతవరకు, అణ్వస్త్రాలను నిషేధించడంతోసహా సంపూర్ణ నిరాయుధీకరణ జరగనంత వరకు, సరిహద్దు వివాదాలతో సహా అన్ని అంతర్జాతీయ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకొనాలన్న నిర్ణయానికి ప్రపంచ రాజ్యాలు రానంత వరకు, దాని అవసరం తీరదు. (ఇట్టి నిర్ణయానికి అన్నిదేశాలు సంసిద్ధంగా లేవనడానికి మలేసియాపై కక్ష కట్టిన ఇండొనీసియా, భారత భూభాగంలో కొంత మేరను సైనికంగా ఆక్రమించిన చైనా తార్కాణాలు.)

అలీన విధానాన్ని అగ్రరాజ్యాలు సయితం గుర్తించి గౌరవిస్తుండగా, ఇండొనీసియా వంటి అలీన రాజ్యం అది అప్రధానమని వాదించడం విడ్డూరమే. ఈ విధంగా వాదించేవారు ఇండియాలో సయితం లేకపోలేదు. వారికి ఈ విధానం పట్ల ఇంత విద్వేషమెందుకో తెలియదుగాని, ప్రస్తుత పరిస్థితులలో ఇంతకంటె ప్రశస్తమైన ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించడం మాత్రం వారు [illegible] లేదు. బహుశా, [illegible] చించ లేరు కూడా.

"ప్రపంచ భవితవ్యాన్ని తీర్చిదిద్దిన మహనీయుడు"

శాంతిదూత శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు సింహళం నాయకుల శ్రద్ధాంజలి

కొలంబో, జూన్ 1—

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ గత కొద్ది సంవత్సరాలలోను ప్రపంచ భవితవ్యాన్ని తీర్చి దిద్దిన మహనీయుడని నిన్న ఇక్కడ జరిగిన సంతాప సభలో పలువురు వక్తలు జోహార్లర్పించారు.

సింహళం పార్లమెంటు స్పీకర్ శ్రీ హగ్ ఫెర్నాండో అధ్యక్షత వహించిన ఈ సభలో వివిధరాజకీయ పక్షాలకు చెందిన నాయకులు ప్రసంగించారు.

మహాజన ఏకసాల్ పెరమున నాయకుడు శ్రీ విలిట్ గుణవర్ధనే మాట్లాడుతూ, శ్రీ నెహ్రూ గత కొద్ది సంవత్సరాలలోను ప్రపంచ భవితవ్యాన్ని తీర్చిదిద్దిన మహారాజనీతిజ్ఞుడని అభివర్ణించారు. ఆయన తన ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు:

గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచంలో శాంతియుత పరిస్థితులు నెలకొన్నదంటే అందుకు కారణం శ్రీ నెహ్రూయే. ఈ విషయంలో పండిట్ నెహ్రూకు, ఆయన అనుచరులకు, ఆయనను బలపరచే వారికి మనం కృతజ్ఞతలు తెలియజేయాలి.

"శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ సింహళానికి గల గొప్ప మిత్రులలో ఒకరు. రెండు దేశాల మధ్య గల స్వల్ప భేదాలు తాను జీవించి వున్న కాలంలోనే సమసి పోవాలని శ్రీ నెహ్రూ అభిలషించారు. కొద్ది మాసాల క్రితమే నేను శ్రీ జవహర్‌లాల్‌ను కలుసుకున్నాను. సింహళం, ఇండియాలు సన్నిహిత మిత్ర దేశాలుగా వర్ధిల్లడానికి రెండు దేశాలమధ్యగల స్వల్ప భేదాలు తొలగిపోవాలని శ్రీ నెహ్రూ నాతో చెప్పారు. శ్రీ నెహ్రూ లేకుండా ఇండియాలో కొత్త నాయకులు ఈ విభేదాల పరిష్కారానికి కోర్పడగలరని అనిపిస్తున్నాను."

స్పీకర్ శ్రీ ఫెర్నాండో మాట్లాడుతూ ఇలా చెప్పారు :

"శ్రీ నెహ్రూ నిర్యాణానికి మనం ఎంతగానో విచారిస్తున్నాము, అయినప్పటికి ఇండియా, సింహళంల మధ్యగల స్నేహ సంబంధాలను మరింత పటిష్ఠం చేసుకొనడానికి కృషి చేద్దాము.

లంకసమ సమాజ పార్టీ నాయకురాలు శ్రీమతి విజియన్ గుణవర్ధనే మాట్లాడుతూ శ్రీ నెహ్రూ సింహళానికిగల మిత్రులలో అత్యంత సన్నిహితులని, ఆయన నిర్యాణం వల్ల తీరని లోటు ఏర్పడిందని చెప్పారు.

ఈ సమావేశంలో ప్రసంగించిన వారిలో బౌద్ధమతాధిపతి కూడా వున్నారు.

శ్రీ నెహ్రూ అశ్రుశాంతికై సమావేశానికి హాజరైన వారందరు లేచి రెండునిమిషాలు మౌనం వహించి భక్త్యంజలి ఘటించారు.

నెహ్రూ అస్థికలు పొందడానికి కృషి

అనురాధపుర జవహర్‌లాల్ అస్థికలను సంపాదించి సింహళంలోని నదులలో నిమజ్జనం చేయాలని ఇక్కడి బౌద్ధ తీవ్ర కృషి చేస్తున్నారు.

సింహళంలోని బౌద్ధ విశ్వవిద్యాలయమైన విద్యాలంకార యూనివర్శిటీవారు, శ్రీ నెహ్రూ అస్థికలను సంపాదించవలసిందిగా సింహళం సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ సి. బి. టి. కలుగల్లకు విజ్ఞప్తి చేశారు.

కేలనీ గంగానదిలో శ్రీ నెహ్రూ అస్థికలను నిమజ్జనం చేయడానికి వాటిని తమకు అందచేయాలని కొలంబోకు సమీపంలో వున్న కేలనియా గ్రామస్థులు నిన్న ఇక్కడ సమావేశమై భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

అయూబ్‌ఖాన్ జోహార్లు

రావల్పిండి, జూన్ 1—ప్రపంచంలో శ్రీ జవహర్‌లాల్ వంటి గొప్పవ్యక్తులు జన్మించడం అరుదని, ఆయన నిర్యాణం భారత దేశానికి తీరని లోటని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ నిన్న ఇక్కడ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

భారత దేశంలో గత పది రోజు సంవత్సరాలుగా సుస్థిర ప్రజాస్వామ్యాన్ని కొనసాగించడంలోను, దేశాన్ని అభివృద్ధి చేయడంలోను శ్రీ నెహ్రూ మహత్తర విజయాన్ని సాధించారని అయూబ్‌ఖాన్ చెప్పారు.

సమాజవాద సిద్ధాంతంలోను, పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాలు నెలకొల్పుకొనాలన్న విషయంలోను విశ్వాసం వ్యక్తి శ్రీ నెహ్రూకు వారసుడుగా రాగలరని తాను అశిస్తున్నానన్నారు.

ఘనాలో ప్రార్థనలు

అక్రా, జూన్ 1—ఘనా పార్లమెంటు సభ్యులు, ఉన్నతోద్యోగులు, వివిధ దేశాల దౌత్య ప్రతినిధులు నిన్న ఇక్కడి కథా కేంద్ర భవనంలో సమావేశమై అమరజీవి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆత్మశాంతికై ప్రార్థనలు జరిపారు.

ప్రార్థన సమావేశానికి భారత కమిషనర్ కార్యాలయోద్యోగి శ్రీ బల్వంత్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఇక్కడి భారతీయ వ్యాపారుల సంఘంవారు ఏర్పాటు చేశారు.

అఫ్ఘనిస్థాన్ రాజు సందేశం

న్యూఢిల్లీ, జూన్ 1—శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ భారత స్వాతంత్ర్యోద్యమంలోను, [illegible] స్వాతంత్ర్యానంతరం దేశాన్ని అభివృద్ధిచేయడంలోను చేసినకృషి, ప్రపంచ శాంతి సాధనకై చేసిన కృషి ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలచిపోగలదని అఫ్ఘనిస్థాన్ రాజు జహీర్ షా భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు పంపిన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

అఫ్ఘనిస్థాన్‌లోని జలాలాబాద్‌లో డిప్యూటీ గవర్నర్‌తోసహా సుమారు 400 మంది సమావేశమై శ్రీ నెహ్రూ నిర్యాణానికి తమ సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

బ్రిటన్‌లో

లండన్, జూన్ 1—బ్రిటన్‌లో సౌత్‌హాల్ పట్టణంలో 400మంది భారతీయులు నిన్న ఇక్కడ సమావేశమై తమ ప్రియతమ నాయకుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు సౌత్‌హాల్ పట్టణం ఇండియాకు అయిదువేల మైళ్ళ దూరంలో వున్నది.

లేబరు పార్టీ పార్లమెంటు సభ్యులు శ్రీ డార్జిపార్టిటర్ మాట్లాడుతూ ఇరువురి నూతన కామన్వెల్తుకు రూపరేఖలిచ్చిన మహనీయుడు శ్రీ నెహ్రూయేనని చెప్పారు.

సౌత్‌హాల్ మేయరు శ్రీ అల్బర్ట్‌మన్ అల్బర్ట్ పురపాలక సంఘం చేసిన సంతాప తీర్మానాన్ని సభలో నదిని వినిపించారు.

పశ్చిమ జర్మనీలో

బాన్, జూన్ 1— శ్రీ జవహర్ లాల్ నెహ్రూకు అధికారపూర్వకంగా జరిగే సంతాప సభలో హాజరవడానికి క్యాబినెట్ హాలులో గల మంత్రిని ఢిల్లీకి పంపగలమని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నిన్న ఇక్కడ ప్రకటించింది.

శ్రీ నెహ్రూ అంత్యక్రియలకు ఢిల్లీలోని పశ్చిమ జర్మనీ రాయబారి మాత్రమే హాజరైనారని ప్రతిపక్ష సభ్యులు చేసిన విమర్శలకు సమాధానంగా ప్రభుత్వం పైవిధంగా ప్రకటించింది.

ఢిల్లీలో నెహ్రూ సంతాప సభ

భుట్టోకు ఆహ్వానం రాలేదన్న వార్తల ఖండన

కరాచీ, జూన్ 1—శ్రీ నెహ్రూ నిర్యాణం సందర్భంలో గత శుక్రవారంనాడు ఢిల్లీలో ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించడానికి పాక్ విదేశాంగ మంత్రి భుట్టోకు ఆహ్వానం పంపలేదని స్థానిక పత్రికలు ప్రచురించిన వార్త పొరపాటని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

ధారణీయ అధికారులు భుట్టోకు ఆహ్వానం పంపారని, కాని ఆ సమయంలో భుట్టో భారత నాయకులతో సమావేశాలు జరుపుతున్నందువల్ల ఆహ్వానం సకాలంలో ఆయనకు చేరలేదని ఈ ప్రతినిధి తెలియజేశారు.

పెదవడ్లపూడిపంచాయతీ ఎన్నికలు నిలుపుదల

మంగళగిరి, జూన్ 1 — హైకోర్టు నేడు ఉత్తరువు ఫలితంగా జూన్ నాలుగవ తేదీన జరగవలసిన పెదవడ్లపూడి పంచాయతీ ఎన్నికలు నిలుపుదల చేయబడినట్లు తెలుస్తున్నది.

చక్కెర పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

మే నెలలో మొదటి పక్షంలోలాగు గడిచినప్పటి నుంచి చక్కెర కొరత ఏర్పడిందని మంత్రి శ్రీ థామస్ అంగీకరించారు.

చల్లని పానీయాలు మొదలైన వాటికి, పేదవిలోని ఇంట్ర అవసరాలకు చక్కెర అవసరాలు చాలినందువల్ల కొరత ఏర్పడిందని అన్నారు.

ఎల్లికి కేటాయించిన అడుసేం దున్నుల కోటా ఇక్కడి అవసరాలకు సరిపోతుందని అయన తెలిపారు.

అనుచితంగా ప్రవర్తిస్తున్నట్టు రుజువైన చిల్లర వ్యాపారుల లైసెన్సులను రద్దుచేయడం జరుగుతున్నదని. తనిఖీ కార్యక్రమం మరింత సమర్థంగాజరగడానికి చిల్లరవ్యాపారుల అకౌంట్లను పోలు వ్యాపారుల అకౌంట్లను సంబంధం కలిగించే ప్రతిపాదన పరిశీలనలో వున్నదని శ్రీ థామస్ పేర్కొన్నారు.

గురువారంలో ఢిల్లీకి 20 వేల చక్కెర బస్తాలు సరఫరా అయినవని, అందుచేత పరిస్థితి మెరుగుపడగలదని అయనచెప్పారు.

శ్రీ ఎ. బి. వాజపాయి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ కొన్ని ప్రాంతాలలో చక్కెర పొట్టలేవద్ద గల ధరలు న్యాయసమ్మతమైనవే నని. వీటి సవరణ [illegible] సూత్రాలకు అనుగుణంగానే జరిగి[illegible] [illegible] పడవ [illegible]

శ్రీ నెహ్రూ విధానాలు

భారత ప్రజలు కట్టుబడి వుండగలరని మాస్కోలో శ్రీ కోసిగిన్ వివరణ

మాస్కో, జూన్ 1—శ్రీ నెహ్రూ అంత్యక్రియలకు హాజరైన అనంతరం సోవియట్ ప్రథమ ఉప ప్రధాని శ్రీ కోసిగిన్ నిన్న ఇక్కడకు తిరిగి వచ్చారు.

అయన విమానాశ్రయం వద్ద భారతీయ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, శ్రీ నెహ్రూ అనుసరించిన అలీన విధానం, శాంతియుత సహజీవన విధానం ఇండియాలో కొనసాగగలదన్న అభిప్రాయం రమకు కలిగినట్టు తెలియజేశారు.

ఈ విధానాలపై భారతీయ ప్రజలు స్థిరంగా అధారపడి వున్నదని, భారత ప్రజల హృదయాలను ఆకట్టుకొన్న నాయకుడు శ్రీ నెహ్రూ నిర్యాణంపట్ల తాత అంతా విషాదభరితులై వుండడాన్ని తాము కనుగొన్నామని ఆయన చెప్పారు.

ఢిల్లీలో భారతీయ నాయకులతో తాను పెక్కు అంశాలపై చర్చలు జరిపానని శ్రీ కోసిగిన్ అన్నారు.

ఇండియాలో అలీన విధానం, శాంతియుత సహజీవన విధానం, పీ సైనిక కూటంలోను చేరకుండా వుండే విధానం కొనసాగగలదని తాము అభిప్రాయానికి వచ్చామని అయన తెలిపారు.

భారత ప్రజలు నెహ్రూ ఆదర్శాలకు కట్టుబడి వున్నారని అయన చెబుతూ, భారత ప్రజల విచారంలో సోవియెట్ ప్రజలు పాలు పంచుకొంటున్నారని చెప్పారు.

సోవియెట్ యూనియన్‌లో భారత రాయబారి శ్రీ టి. ఎన్ కౌల్ కూడా శ్రీ కోసిగిన్‌తో పాటు ఇక్కడకు తిరిగి వచ్చారు.

దక్షిణ రొడీషియాపై బ్రిటిష్ ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపే నిమిత్తం సమితి ప్రతినిధివర్గం మే 30 వ తేదీన లండన్ చేరుకున్నది.

"శాంతిదూత నెహ్రూ"

హైదరాబాద్ పౌరుల భక్త్యంజలి

హైదరాబాద్, జూన్ 1—

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టం థానుపిళ్లై అధ్యక్షతన జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో హైదరాబాద్ పౌరులు స్వర్గీయ ప్రధాని, ప్రియతమ నాయకుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు భక్త్యంజలి ఘటించారు.

బహిరంగసభ సంతాప తీర్మానాన్ని ఆమోదిస్తూ, శ్రీ నెహ్రూ ప్రపంచ రాజనీతిజ్ఞులలో అగ్రగణ్యులుగాను, శాంతి దూతగాను అభివర్ణించారు.

నెహ్రూ నిర్యాణంవల్ల ఏర్పడిన ధాతు భర్తీచేయడం కష్టసాధ్యమని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. శ్రీమతి ఇందిరాగాంధీకి, నెహ్రూ కుటుంబంలోని ఇతర సభ్యులకు తమ సంతాపాన్ని వ్యక్తపరచారు.

పిదప నెహ్రూ స్మృత్యర్థం రెండు నిముషాలు మౌనంగా నిలబడి శ్రద్ధాంజలి ఘటించారు.

నెహ్రూ ఉన్నత ఆదర్శాలను ప్రజలంతా ఒకరికిగా తీసుకొనాలని గవర్నరు, ఇతర పార్టీల నాయకులు ఉద్ఘాటించారు.

గవర్నరు శ్రీ థానుపిళ్లై మాట్లాడుతూ, నెహ్రూ భారత ప్రజల ప్రపంచ ప్రజల శాంతి సౌభాగ్యాల కోసం కృషిచేసిన మహోన్నత ఆదర్శమూర్తి అని అన్నారు. ప్రపంచంలో ఇంతవరకు ఉద్భవించిన మహారాజ నీతిజ్ఞులలో నెహ్రూ ఒకరని ఆయన అన్నారు.

రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, శాశ్వత ప్రపంచ శాంతిసాధనకు నెహ్రూ గణనీయంగా దోహదంచేశారని, యుద్ధాలులేని ప్రపంచం ఆయనకు సముచిత స్మృతిచిహ్నం కాగలదని అన్నారు.

హోమ్‌మంత్రి శ్రీ అహమ్మద్ అలీఖాన్ మాట్లాడుతూ నెహ్రూను భారత ప్రజలే కాక, మానవాళి మొత్తం ప్రేమించేదని అన్నారు.

నెహ్రూ తుది వాక్కులు

సోషలిజంపై అమూల్యాభిప్రాయాలను చివరిసారిగా వ్యక్తంచేసిన వైనం

న్యూఢిల్లీ, జూన్ 1—

ఇండియా పరిస్థితి, ప్రజల స్థితిగతులను దృష్టిలో వుంచుకొని, సాంఘిక వ్యవస్థను మార్చవలసిన ఆవశ్యకతను దృష్టి సభలో వుంచుకొన్న పక్షంలో ఇండియా సాధించిన పురోభివృద్ధి "గణనీయంగా" వున్నదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

"భారత భాగ్యోన్నతి సాధనకు పునాది వేయడం జరిగింది. దాని నిక్కడ ప్రజాస్వామ్య ప్రాతిపదికపైన వేయడం జరిగింది. గతంలోకంటె భవిష్యత్తులో మరింత త్వరితగతిని ఈవిషయంలో పురోగతి వుండాలి." అని శ్రీ నెహ్రూ "ఇండియా ప్రజాళికలో సోషలిజం" అనే పుస్తకానికి డెహ్రాడూన్‌లో గతనెల 25 వ తేదీన ముందు మాటను వ్రాస్తూ తెలిపారు.

ఇండియా ప్రణాళికలు, సోషలిజంపై అమూల్య అభిప్రాయాలను శ్రీ నెహ్రూ వాటి ద్వారా వివరించడం అదే తుదిసారి కావచ్చు. డెహ్రాడూన్‌లో కొద్దిరోజుల పాటు విశ్రాంతి తీసుకొన్న నెహ్రూ ఢిల్లీ తిరిగి వచ్చిన వెంటనే ప్రణాళిక సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణకు గత నెల 26 వ తేదీన అందజేశారు.

ఆ పుస్తకానికి వ్రాసిన ముందుమాటలో శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు.

"ప్రజాస్వామ్య సోషలిజాన్ని దృష్టిలో వుంచుకొని మొత్తం అభివృద్ధిని మనం చూడడమే ప్రధాన అంశం.

ఇండియా అభివృద్ధి పట్ల సోషలిజం, ప్రణాళికల పట్ల ఆసక్తి కల వారందరు ఈ చిన్న పుస్తకాన్ని చదవవలసినదిగా నేను కోరుతున్నాను. నేను ఈ పుస్తకాన్ని అందాదవలేదు, అయినప్పటికి, మన సమస్యల విషయంలో విశాల అవగాహనను ఏర్పాటు చేసుకొనడానికి సహాయకరం అవుతుందని ప్రయోజనకరంగా వుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

"సోషలిజం అనేది అస్పష్టమైన పదంలాగా తయారయినదని దానికి అనేక అర్థాలను చెప్పడంలో ఈ పరిస్థితి ఏర్పడిన దీ. ఈ అధునిక ప్రపంచంలో అనునిత్యం మార్పులు జరుగుతున్న సమయంలో అత్యద్భుత సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందిన తరుణంలో, సోషలిజంపట్ల వుండే దృక్పథం మారుతుంది. అయితే దాని మౌలికసూత్రాలు యథాతథంగానే వుంటాయి. అభివృద్ధి, సాంకేతిక, విజ్ఞానాభివృద్ధి ఉపయోగించుకొని వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఆధికోత్పత్తిని సాధించడం మనకు ముఖ్యం అయితే ఈవిధంగా దీనిని సాధించడంలో వ్యక్తి విశిష్టతను, దానిక్రింద వున్న ధర్మానికి చెందిన దృక్పథాన్ని అక్షయంగా పెట్టుకోవాలనే ముఖ్యమైన అంశాన్ని విస్మరించారు.

"మనం ఇప్పుడు తృతీయ ప్రణాళిక మధ్యలో వున్నాం. మన ప్రణాళిక సంఘం అప్పుడే నాల్గవ ప్రణాళికను గురించి దూరాలోచిస్తున్నది. అయితే ప్రణాళిక ముగిసే నాటికి అనేక విషయాలలో స్వయం పోషకత్వం సాధించగలం. అప్పుడు ఆకర్షణీయంగా జరుగుతుంది. అప్పుడు అభివృద్ధి విశేషాలు వుండవు. పద్ధతులను సహాయంపై అంతగా ఇది అం[illegible] ఎంత [illegible] పడ [illegible]

"స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మన పురోభివృద్ధి మందగమనంలో వున్నదని కొందరు అభిప్రాయపడుతున్నారు.

ఇది సరయినదని నేను అనుకోవడం లేదు. ఇండియా పరిస్థితి; ప్రజల స్థితిగతులు దృష్టిపథంలో వుంచుకొని, సాంఘిక వ్యవస్థను మార్చవలసిన ఆవశ్యకత దృష్ట్యా మనం సాధించిన అభివృద్ధి [illegible] వున్నదని నేను అభిప్రాయ[illegible] దామోదర దేశపురోభివృద్ధికి [illegible] లను చేసింది. దీనిని కూడా ప్రజాస్వామ్య ప్రాతిపదికపై వేయడం జరిగింది. గతంలో కంటె భవిష్యత్తులో అభివృద్ధి మరింత త్వరిత గతిని జరగాలి.

"ఈ పుస్తకంలో వున్న విషయాలన్నింటిలోను కొందరు పాఠకులు అంగీకరించకపోవచ్చు. అది అంత ప్రాధాన్యం గలది కాదు. ప్రజాస్వామ్య సోషలిజం అనే భావాన్ని దృష్టిలో వుంచుకొని, మొత్తంగా పరిస్థితిని చూడాలన్నదే ప్రధానాంశం. ఆ విధంగా చేయడానికి ఈ పుస్తకం వారికి సహాయ పడాలి." అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

తన హెలికాప్టర్‌ను నడుపుతున్న ఇద్దరు సోవియెట్ పైలెట్లకు నెంటనే దేశం నుంచి వెళ్ళిపోవలసిందిగా గిని ప్రెసిడెంట్ సుకార్నో ఆదేశించినట్టు మే 31 వ తేదీన విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చినట్టు కోస్త్రీ వార్త.

(3 వ పేజీ తరువాయి)

వచ్చు పరిశుభ్రమైన గదిలో పుంచాలి. దుస్తులు పరిశుభ్రమగును. చదలుగుడు వుండాలి. గర్భకుహరమునకు ఒక గుడ్డను కట్టివుంచాలి.

ఆహారం ; తేనెముగా చీర్దుముగ పదార్థములు, ఉడ్డుములగు పదార్థములను బహిష్కరించాలి. ప్రవర్తనాలను కొద్దిగా ఇవ్వాలి. పాలు నారింజరసం, గ్లూకోజ్, ద్రాక్షరసాలు ఇవ్వవచ్చు. దగ్గుతెర వచ్చి తగ్గిపోయిన తర్వాత కొద్దిగా ఇవ్వాలి.

పూర్వకాలం ఈవ్యాధికి ఔషధంలేకగాని, పూర్తిగానివారంచేసేమందులేవనికెప్పవచ్చు. కాని అధునిక వైద్య శాస్త్రము అచేయమైన ఈ వ్యాధిని పైరోమైసిన్ అను దివ్యౌషధము తప్పనియలు చేసినదని చెప్పవచ్చు. ఈ పెనుధనము మూడు రోజులు సేవించిన వ్యాధి తగ్గిపోతుంది, ఇది ఘనమైన వైద్యశాస్త్ర ప్రయోగించవలయునేకాని సామాన్యులు ప్రయోగించరాదు. దీనిని మూడూలుగా పెరిటోనియం పొరలోనికి ఇవ్వవచ్చు. ట్రోంకోలను [illegible] నియం పొరలలో యిడ్. మి కాని పెట్ [illegible] వ్యక్తులకు కాని ఇవ్వవచ్చు. ఇది [illegible] రోజుల వరకు ఇవ్వాలి.

వ్యాధి నుం[illegible]

ఆంధ్ర యూనివర్శిటీ ప్రాచ్య భాషా పరీక్షల ఫలితాలు

వాల్తేరు, జూన్ 1—1964 మార్చిలో జరిగిన ప్రాచ్యభాషా పరీక్షలలో దిగువ రిజిస్టర్ నెంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారని ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు :

విద్యాప్రవీణ - ప్రిలిమినరీ

308 09 [illegible]55 56 57 58 59

ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు : 250

విద్యాప్రవీణ - ఫైనల్

ఫస్ట్‌క్లాస్ : 311 14 15
సెకండ్‌క్లాస్ : 157 313
థర్డ్‌క్లాస్ : 3 312

ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు : 560

భాషాప్రవీణ - ప్రిలిమినరీ

పూర్తి పరీక్ష: 7 10 19 113 63 64 65 66 67 69 71 253 55 82 84 85 86 89 317 18 19 20 22 23 24 25 26 27 28 29 30 31 33 34 35 36 37 38 39 40 41 42 43 48 455 56 57 59 61 62 505 07 10 61 62 64 65 66

మోడరన్ ఇండియన్ లాంగ్వేజెస్ : 5 9 13 21 24 25 112 62 70 72 77 86 88 251 56 57 332 44 54 55 56 460 563 67 69

సంస్కృతంలో : 16 159 90 91 94 95 254 58 87 90 321 49 53 58 59 60 61 458 64 66 67 513

ఈ దిగువ నెంబరు గల అభ్యర్థి పరీక్షా ఫలితాన్ని నిలిపివేశారు : 20

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థుల పరీక్షా ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు : 516 577 580 588 589 590 591 592

భాషా ప్రవీణ - ఫైనల్

ఫస్ట్‌క్లాస్ : 521 593
సెకండ్‌క్లాస్ : 31 367 594
థర్డ్‌క్లాస్ : 82 196 99 200 61 92 93 94 95 364 66 68 70 71 73 74 77 83 87 469 71 72 519 20 95

మోడరన్ ఇండియన్ లాంగ్వేజెస్ : 29 32 197 201 [illegible] 363 [illegible] 69 72 75 76 79 80 81 [illegible] 86 89 596 602.

సంస్కృతంలో : 28 33 81 204 62 63 65 66 470 75 77 525 28 31 86 606.

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు:
33 264

భాషాప్రవీణ - అడ్మిషన్ టెస్ట్

39 42 47 48 49 53 55 61 63 69 70 71 72 73 75 76

ఆంధ్రజ్యోతి వనితలోకం

ప్రతి మంగళవారం ప్రచురణ

మహిళాభ్యున్నతికి జవహర్‌లాల్ సేవ

1964 [illegible] భారత దేశ [illegible] ప్రజలోని నాక ప్రజలు [illegible] చరిత్రలోనే దుర్దినం.

అవిశ్రాంత ఖండపు అభ్యుదయానికి, భారత ప్రజల ఏకైక నాయకునిగా, శాంతి దూతగా సర్వవిఖ్యాతి నార్జించిన మన ప్రియతమ నాయకుడు జవహర్‌లాల్ నెహ్రూ అస్తమించిన రోజు అది.

మహనీయుడు తన మహత్తర జీవిత కాలంలో మహిళాభ్యున్నతికి కూడా విశేషంగా పాటుపడ్డారు.

అనేక దేశం వదలివారి పాలన కింద మగ్గుతున్న రోజులలో పురుషులతో పాటు దేశ స్వాతంత్ర్య పోరాటంలో అనేకు మహిళలు కూడా పాల్గొనడం జరగగలిగారంటే అది గాంధీ, నెహ్రూల కృషి ఫలితమే.

నెహ్రూజీ ఉపన్యాసాలనుగాని, రచనలనుగాని పరిశీలిస్తే మహిళల పట్ల ఆయనకు ఎంత గౌరవభావం వున్నదో, వారి అభ్యున్నతి పట్ల ఆయనకు ఎంతగా ఆసక్తి వుండేదో విదిత మవుతుంది.

మహిళ ఉన్న ఏ నగరలో ఆయన పాల్గొన్నా వారి నుద్దేశించి ఆయన ప్రత్యేక సందేశమిచ్చేవారు. ఇలా ఆయన అమూల్య సందేశాలను విని వాటి ప్రభావం వలితంగా దేశసేవకు, ప్రజాసేవకు తమ జీవితాలను అర్పించిన మహిళామణు లెందరో వున్నారు.

పోతే సాంఘికంగా మహిళల అభివృద్ధికి కూడా నెహ్రూజీ గణనీయమైన కృషి సాగించారు.

స్త్రీలు కేవలం వంట యింటి వంచేస్లుగా వుంటే లాభంలేదని, దేశభవిష్యత్తు వారిపై ఆధారపడి వున్నదని ఆయన ప్రబోధించారు.

మహిళలను ఇంట్లో అణచిపెట్టి విద్యా విజ్ఞానాలకు వారిని దూరం చేయడం తగదని పురుషులను కూడా ఆయన మందలించారు.

తనకు మహిళల పట్ల వారి శక్తి సామర్థ్యాల పట్ల గల విశ్వాసానికి నిదర్శనగానే ఆయన తర్వాత మంత్రివర్గంలో మహిళలకు స్థానా లిచ్చారు.

గవర్నర్లుగా మహిళలను నియమించారు, రాజధానులోను, పార్లమెంటులోను స్త్రీలకు సముచిత ప్రాతినిధ్యం వుండేటట్టు ఆయన శ్రద్ధ తీసుకొనేవారు.

ఇలా మహిళలను అభ్యుదయ పథంలో పురోగమింప చేయడానికి నెహ్రూ గావించిన కృషి అనన్య సామాన్యమైనది.

అలాంటి మహనీయుడు అస్తమించడం భారత మహిళా లోకానికి తీరని లోటు.

మహిళల తరపున ఆయన కివే జోహార్లు.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు అంతిమ నమస్కారం చేస్తున్న మహిళలు

మగువలు-మనస్తత్వాలు

శ్రీమతి

ఎ. పకుళాదేవి

మగువ లనే పేరు లోనే మానసిక బాధ్యత తొంగిచూస్తుంది. ఒక్కొక్కరి మనస్సు ఒక్కొక్క సంతలో నడుస్తుంది. మగువలంతా మనో బాధ్యత కలవారే అని చెప్పి తీర్చేదీ. అయితే నాలుగింట మూడు వంతులు ఇలాటివారే కనిపిస్తారు. మగువలు సాధారణంగా పొగడ్తకు లొంగిపోవడం సహజం. సత్యభామవంటి దామినే శ్రీ కృష్ణభగవానుడు సదా పొగుడుతూనే ఉండక తప్పలేదు. కేవలం పొగడ్తలకు లోబడిపోయే వనితలే ఎక్కువ. చలపగారపు పలుకు పన్ని అరచేత వైకుంఠం చూపుతానంటూ, "నీ అంతరాత్మవు నీవే, నా రాణివి, నా దేవతవు, నా జీవిత సర్వస్వమూ నీవే" అంటూ కబుర్లకానందాలలోనం దీంచి గానిసగా చేసుకునే పురుష ప్రకృతులకు లోనయి తుదకు జీవితాన్నే బలిచేసుకొనే యువతులు ఎందరు లేరు? కించిత్తయినా తమ వివేకతను ఉపయోగించుకొనలేక పోవడం ఒక దౌర్బల్యం. ఇక మరి కొందరు జవరాళ్ళు ఆగ్రహోదేశాలకు గురి అయిపోతారు. వీరి యెదల ఆగ్రహం విలయతాండవం చేస్తుంది. ఎదుటి వ్యక్తిని వీరు మాట్లాడ నివ్వరు. మాట్లాడేకొద్దీ కోపం హెచ్చిపోతుంది. ఇది ఒక రకమైన ఈర్ష్యతోకూడిన స్వభావం. ప్రతి మాటలో తప్పులు వెతుకుతూ, కిమ్యానికి కాలుగుప్పడం వీరి గుణం. ఇలాంటి యువతులకు కాస్త దూరంగా ఉండడం శ్రేయస్కరం. యువతులు కొందరు ఒక్కచోట చేరితే వివిధ రకాల మనస్తత్వాలను మననం చేయవచ్చు. కాస్త ఉద్యోగస్థులయి కొంత అధిక వేతనాలు కల భర్తల భార్యలు కొందరు భర్తల కన్న వారే అధిక్యత చూపుతూ, సాధారణ సాంసారిక యువతులతో మాటలాడుతారు. తమ గొప్పతనానికి భంగకరమేమోనని యోచిస్తూ, అడిగిన వాటికైన విడులు చెప్పలేనంత గర్వాలం కనపడుతూ, మాటి తూచి తప్పనిసరిగా మాట్లాడుతారు.

వీరి హృదయాలు బహు సంకుచితాలై ఉంటాయి. తమ హోదాను, గొప్పతనాలను ఎదుటివారికి వర్ణిస్తారు. ఎంత గొప్పతనాన్నయినా మైకి లాగువడనీయక సర్వసాధారణమై అందరి హృదయాలను ఆకర్షిస్తూ కొంతకాలం నిలుచుండగల ఉంటే వనితను చూస్తే అందరూ ఇష్టపడతారు. ఇటువంటి వనితలు కూడికి ఒక్కరు పాలు మాత్రమే ఉంటారు.

సాధారణంగా నోటి దురుసుతనం కల యువతులు అనేకంగా ఉంటారు. వీరికి చేతి దురుసుతనంకూడా నడుపాస్థు. అనవసరమైన విషయాలలో సర్దించుకుంటూ అదిపోను, కోపం వీరి స్వభావం. ఈ యువతులచుట్టూ పడ్డ వారిచేత నోర్కలగి ఇంతంతకాదు ఏదో ఒక విధంగా హడావుడి చేస్తూ, చిత్ర హింస పెడుతూ, తిట్టడమో, లేక చేతికి దొరికిన వస్తువును వారి మీదకు విసరడమో చేస్తూ నలుగురూ చేస్తుంటారు. ఎంత నేపూ అధికారం చెలాయించుకొనడమే వీరి పరమావధి. అనాగరికతకు ఇదొక లక్షణం. ఈ గుణం కలవారు ఎవరికీ మంచిగా నడువలేరు. ఒకరిని అణిచేసి, వారిచేతవర్గం అమిత ఇష్టమైనా వీరికు చేతి దురుసుతనం కల పురుషులు కూడా ఉన్నారు. ఉద్యోగస్తులలో కూడా ఈ రకపు వారున్నారు. చేతి విసురుతనం పైవారి మీదనే కాక ఇల్లా విని కూడా అవసరమైన వాటికల్లా రోషోద్రేకులై కొట్టడం చాలాకష్టం చూస్తుంటాం. కేవలం అహంకారప్రాధాన్యతయా వక్కెరను అనుమానించడం చేయడంలో ప్రధాన వ్యాపారులపై కలదని అనుమానించడం పెంచుకునే వారున్నారు. తమ యజమానులున్న రాయలకు వీరవనిత వెళ్లినా అనుమానించడమే. కాక తమ భర్తలు వీ యువతులతో నైనా సంధానించ పలిసినప్పుడు అనుమానిస్తూ వారికి వీరికి ముడిపెడ్తూ చేనిలోని అపోహలు లోనయి జీవితాలను దుఃఖమయం చేసుకుంటారు.

అనుమానమనే తత్త్వగుణంకల మహిళలకు మంచిచెడ్డల తారతమ్యంకూడ వుండదు. వయోభేదము కూడ గమనించరు. ఇంటి నుండే పెద్దలనుకూడ అవసరంగా అనుమానిస్తారు. అక్రమ సంబంధాలను వారికి అంటగట్టి జూలనాడుతుంటారు. చెండవది దొంగగా అనుమానించడం: ఇంట అడుగుపెట్టినవారి నందరనూ దొంగలుగా ఎంచడం చాల హేయకరమైన విషయం. వీరైన ఒక వస్తువు కంటపడకపోయినంతమాత్రంగా దాన్ని ఎవరో సంగ్రహించి వుంటారనే అనుమానం అధికంగా వ్యక్తుల మర్యాదలనైన ఎడగక ప్రతివారినీ దొంతతనానికి గురిచేయడం వంటి అవినీతికరమయిన సద్గతి కొందరిలో చూస్తాం. ఈ రెండు గుణాలూ మూర్తీభవించిన శ్రీ పురుషులవద్ద మసలడం మానివారి ఛాయలకుకూడ పోవుంటే మార్గం పుచితమయింది. అటువంటివారిక్రింద నౌకరీ చేయడం చాల దురదృష్టమైనది.

మహిళకు సంఘమర్యాద, బంధు మర్యాద, స్నేహార్థ్రత, విశాలదృక్పథం, సౌశీల్యత, ఉన్నప్పుడే ఆ మహిళ లోకోత్తరమైన దృష్టిలో పడి అఖండ ఖ్యాతి నార్జించుకొనగలదు. ఇటువంటివారు నూటి కొక్కరు మాత్రమే. వీరు సదా విశ్వ కళ్యాణమునకై పరితపిస్తుంటారు. జాతి శ్రేయస్సే వారి ప్రధాన లక్ష్యం.

ఒకరికి నీటులు బోధించడం సులభమే కాని, తమ దాకా వస్తే తగువే ఉండదు. ఈ రీతి సంధానములు తరచుగా నీటిసంపుల వద్ద, నూతిగట్ల వద్ద చూస్తాం. "తప్పు చెప్పువాడు తమ తప్పు చెయ్యగూడు" అని పెలు అక్కడ పడచేసి అమ్మలక్కలంతా దుమ్ము లాడుకుంటే కాని మనస్సొప్పదు. అరిటేరిన నారమణి గడ్డపు మీద చేరుటుంచి, ఆశ్చర్యం ప్రకటిస్తూ: ప్రక్కింటి అమ్మాయి గురించి కాని, ఎదురింటి అబ్బాయి గూర్చిగాని, లేక కాలేజీకి వెడుతున్న అమ్మాయి గూర్చి కాని, ముచ్చటిస్తూ, వారిపై లేనిపోని అభాండములు వేస్తూ గోసంతలు కొండంతలుగా చెప్పడంతో అనాటి కార్యక్రమానికి అర్థశక్తత వహించడంలో తమ నేర్పు గనుపరుస్తూ! తృప్తిపడే నారమణితో మరికొందరు కూడ జాంచేసి అమె తయారుచేసుకున్న ప్రణాళికను జీవంపోసి, ఎనలేని ఆనందం పొందే అమ్మలక్కల తెగలోనివారు వీరే. వీరికి వీరేసాటి. ప్రచారులూ, ప్రసారములూ వీరి సొత్తు. రెండవనాటి కార్యక్రమం విడమిస్తుంది. అదే దాని "నోట దువ్వుగింజ" నానడు. అన్న లొకోక్తి రక్తకడుతుంది. అగ్గిపుల్ల అవసరం లేకనే కొంపలు రగుదుదుంటాయి. మొదటి కార్యక్రమంలో చేతులు కలిపిన వారంతా ఒకరికొకరు నొకరు అందుకోడంతో పోరు పెరగై, తిండెలు మారకాష్టములుగా విని దొగింపబడతాయి. వీ న్ని మాన్ప బ్రహ్మతరం కూడ కాదు. అసలు విషయం బయటబడ్డంతో, నాయకురాలగు నారమణిని తిట్టింపుకు తిరుగుతారు. ఇక అచె జీవితం పక్షి జీవితం కాక మరేమవుతుంది.

"దొప్పిందక తాగొవ్వక" తప్పించుకు తిరగడమే ఉత్తమం లక్ష్యం. ఈ చెవిని విని అ చెవిని వదలివేయాలి. వీరికి ఎవరిలోనూ శత్రుత్వముండదు. మిత భాషిణులను, అమిత భాషిణులను కూడా చూస్తుంటాం. మితభాషి అయిన వనితకు ఒక విధమైన గౌరవం లభిస్తుంది. అమితంగా మాట్లాడ్డం కొందరి స్వభావం. వీరు ఎదుట వారిని మాట్లాడ నివ్వరు. ప్రశ్నలూ - జవాబులూ కూడ వీరే చెప్పేస్తారు. పైగా మాట్లాడబోయేదార్ని "ఉష్:" అంటూ అడ్డగిస్తూ చెప్పుకుపోతుంటారు. వీరికి దుంచీ చెడ్డా కూడా తెలియవు. అన్ని విషయాలూ వారికే తెలిసినట్టు చెప్పుకు పోవడం ఇది అవివేకం మాత్రమే.

మితభాషిణులను వీరు ముద్దరాలు అంటూ ఆక్షేపణ చేస్తారు. అంతేకాని మితంగామాట్లాడ్డంలో ఉండే లాభాన్ని గూర్చి ఆలోచించలేరు. విచేకపతి అయిన వనిత ఏ సంభాషణలోనూ బోక్యం కలుగ చేసుకొనదు. ఈమెను ముద్దరాలు అన్నా పోయేది ఏమీ ఉండదోడు.

పదింటికి ఒక్క జవాబు మాత్రమే చెప్పువారిని చూస్తే, మూతి త్రిప్పుకునే వనితలున్నారు. అంతేకాని నితధాచణచూసి నేర్చుకుందామని అనుకొనరు. వీరైనా ఒక సమజంలో అడుగు పెట్టిచూస్తే, చిత్ర విచిత్రమైన మనస్తత్వాలు చూడగలం. గయ్యాళి ఒక అంటు వ్యాధి. ఇది దద్దురు, జ్వరము, నోటిలో శ్లేష్మపు పొరపై చిన్న మచ్చలుతో కూడి వస్తుంది.

కారణాలు:. ఇది ప్రపంచమంతట వ్యాపించి వున్నది. మొట్టమొదట అయిదు సంవత్సరాలలో ఎక్కువగా శః వ్యాధి గంటి విస్తుంది. కాని చంటి పిల్లలకు మొదటి మూడు నెలలలో మచ్చలు అరుదు. దీనికి కారణం తల్లి పెత్తనేనని వైద్య శాస్త్రజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు. ఇది సామాన్యంగా పేదరికపు పరిస్థితుల లోను, జననమ్మర్దము కలిగిన చోట్లను దొక్కువగా వ్యాపిస్తుంది. 7/8 భాగము స్కూలు పిల్లలలో సంభవిస్తున్నది. గర్భిణీ స్త్రీలకు గర్భస్రావము కలుగవచ్చు. లేదా అకాల ప్రసవము సంభవించవచ్చు. శిశువుకూడ యీ వ్యాధిచే బాధపడినట్టు మనకు నిదర్శనములున్నవి. తల్లికి ఏ దశలో శః వ్యాధి వుంటుందో అదే దశలో శిశువుకూడ బాధపడుతుంది. అంటే తల్లివద్దకు దశలో వున్నయెడల శిశువుకూడ అదే దశలో పడుతుంది.

దీనినే కంజినిటల్ మీజిల్స్ అంటారు. ఈ వ్యాధి సూక్ష్మాతి సూక్ష్మమైన విషజీవిచే కలుగుతున్నది. ఈ సూక్ష్మజీవి ఎక్కువగా శ్వాసకోశము నుండి రోగి తుమ్మినను, దగ్గినను గాలిలోకి వ్యాపిస్తుంది. ఈ గాలి ఎవరైన పీలిస్తే వారికి ఈ వ్యాధి సంభవించవచ్చు. అందుచేత ప్రత్యక్షముగ రోగిలో సంబంధములేకనే ఈ వ్యాధి కలుగవచ్చు. సామాన్యంగా వేసవిలోను శీతకాలంలోను ఈ వ్యాధి ప్రబల రూపం ధరిస్తుంది.

వ్యాధి అంతర్గత కాలము: రోగ చిహ్నములు :- విషజీవి శరీరంలో ప్రవేశిస్తే ఏడు రోజులు మొదలు 14 రోజులలోపల ఎప్పుడైనను ఈ వ్యాధి ప్రారంభించవచ్చు. పురుగు ప్రవేశించిన వెంటనే కొంత అస్వస్థత కలుగవచ్చు. కాని అసలు వ్యాధి మాత్రము 14 రోజులలో ప్రారంభిస్తుంది. వ్యాధి సామాన్యంగా జ్వరంతో ప్రారంభిస్తుంది. కళ్ళు ఎర్రబారుతాయి. ఎండను చూడనియ్యవు. దగ్గరు, తుమ్ముట ప్రారంభదశలో ఎక్కువగా వుంటుంది. మొదటి రోజునే మచ్చలు చూడవచ్చు. ఈ మచ్చలు సామాన్యంగా గుండునూదితలంత పరిమాణము కలిగి నీలిరంగులో నోటిలోపల శ్లేష్మపు పొరమీద చూడవచ్చు. ఈ మచ్చలు క్రమంగా పెదవులమీదకును, బుగ్గల లోపలి భాగమునకు వ్యాపిస్తాయి. రోగనిర్ణయమునకు యీ మచ్చలు వైద్యునకు చాలా సహాయ పడుతున్నవి. ఈ మచ్చలు దద్దురుకు ముందే కనబడి దద్దురు వచ్చుట ప్రారంభించగనే సమసిపోతాయి. ప్రారంభించిన జ్వరము తగ్గిపోయి దద్దురు ప్రారంభించగానే 104 లేక 105 డిగ్రీలు వరకు వస్తుంది. అప్పుడే విచేచనములు ఎక్కువవుతాయి. ముక్కు వెంట, కంటివెంట ఎక్కువగా నీరు కారుతుంది. ఈ దద్దుర్లు మొదట నొసట మీదను, చెవుల వెనుక భాగమునను ప్రారంభించి తర్వాత శరీరమంతయు వ్యాపిస్తాయి. దద్దురు మొదట ఎర్రగా నుండి పెరిగి పెద్దవై రోగిని తేజోహీనుని చేయును. ఈ దద్దురు అక్కడక్కడ రక్తము చిమ్ముడ్డును. చర్మము బిగుటగానుంచి ఒక విధమైన చెడువాసన కొడుతుంది. దద్దురుతోపాటు దురదకూడ ప్రారంభిస్తుంది.

దద్దురు ఎక్కువైన కొద్ది జ్వరం ఎక్కువవుతుంది. ఇలా 48 గంటలవరకు హెచ్చి, తర్వాత దద్దురు, జ్వరము తగ్గ నారంభిస్తుంది. జ్వరంతోటాటు నాడి సరళలో హెచ్చు దనము కనబడుతుంది.

శ్వాసకోశము కూడ క్రమంతనం, వాచాలత్వం, సరళం, సాధుత్వం, స్థైర్యం, బాలత్వం ఇన్నింటితో కూడిన మనస్తత్వాలు ఉంటాయి. ఇంకా ఎన్నో... స్థిరత్వం, సువిశాలమ అయిన సుదత మనస్తత్వం అతి నిర్మలమై ఉంటుంది. ఇది నిండుకుండ వంటిది. మనస్తత్వ పరిణతి చేసుకొని చక్కని మార్గమును వెతుక్కోవాలంటే, ఇంద్రియ నిగ్రహణ శక్తిని ముందు అలవరించారి. మనసనరిచ్ఛరనను పని పరి విధాలపోనివ్వక సత్ప్రీలను గ్రహించుటనేం దుకుఅత్యళ్ళది అవసరం. ఆత్మవిశ్వాసం ఎవరికివారే చేసుకొనవచ్చు. స్త్రీలు చెడును వర్జించి మంచిని మాత్రమే సంగ్రహించుకునే శక్తివంతులయితే వారి భవితవ్యం ఉత్తమ దశకు వచ్చేందుకు సందేహం ఏమీ ఉండదు స్త్రీ స్థానము ఇంతా గౌరవ ప్రతిష్ఠలతో కూడి ఉంటుంది. మనసా, వాచా కూడా మహిళల ప్రవృత్తులు మార్చుట పొందితే సర్వసిద్ధులూ చేకూర గలవు. మేధావంతులైన యువతులున్నారంటే వారు ఆత్మశుద్ధి కావించు కున్నారన్నమాట. స్త్రీ విద్యావతి అయుండేటే, పై గుణములు కొన్ని కలిగి ఉంగ అవకాశమున్నది. విద్యవున్నా వినీతత కూన్యమైతే, సుఖం దున్నా. అహంకార పూరితమైన తామస గుణాన్ని దంపుకుని, శత్రువు గుణమును అలవరచుకొన్నవారు స్త్రీ శక్తి పునర్జీవనమై విశ్వ శక్తులను సంగ్రహించగలరు.

దిండు గలేబుల మధ్యకు డిజైన్

—డి. పార్వతీశం, బిక్కవోలు.

డాక్టర్
త్రిపురనేని వెంకటేశ్వరరావు
ఎం. బి. బి. ఎస్.

గృహ వైద్యం:

పొంగు - చికిత్స విధానం

[illegible] తప్పుతుంది. ఇదే సమయంలో [illegible] ఎక్కువ కావడం సంభవించడం [illegible] తుంది. కంఠమునందలి గ్రం[illegible] యగుట, నాలుకమీద తెల్లని దుష్టపదార్థ మేర్పడుట తటస్థిస్తుంది.

రక్తమునందలి మార్పులు :- ప్రారంభదశలో శ్వేతకణములు ఎక్కువగుట, తర్వాత శ్వేతకణములు తగ్గుట గమనించవలసిన విషయాలు.

మూత్రము:- పిడుదు ఎర్రగా పడుతుంది. శ్వేతధాతువులు చాలవరకు పోతాయి. ఎసిటోన్ కూడ చూడవచ్చు.

పొంగులో రకములు:- పొంగులో అనేక రకాలున్నవి. అందులో సామాన్యముగా పోతపోయునవి. ఎక్కువ తీవ్రంగా పోత పోయునవి, రక్త పోతపు పొంగు, ఉపిరి సల్పని పొంగు, విషపాతపు పొంగు అని అయిదు రకములు. సామాన్య పొంగు దద్దురు కనవడకపోవు, సూక్ష్మకమగు పొంగు లక్షణములు కనబడి వెంటనే తగ్గిపోతుంది. ప్రమాదకరంకాదు.

ఎక్కువ తీవ్రంగా పోత పోయునవి :- విషవాతపు పొంగు, రక్తపాతపు పొంగు, ఉపిరిసల్పని పొంగు.

విషపాతపు పొంగు :- దద్దురు ఎక్కువగా వుంటుంది. జ్వరం తీవ్రంగా వచ్చి సంధిస్తుంది. కడకు ప్రాణహాని కూడ కలుగవచ్చు.

రక్తపాతపు పొంగు :- దీనిలో నోటిలో నున్న శ్లేష్మపు పొరలోనికి రక్తం ప్రసరించి గూడు కడుతుంది. ఇది చాలా అరుదు. ఇలా మహాచిలో సంభవిస్తుంది. ఇది కూడ చాలా ప్రమాదమైనది.

ఉపిరిసల్పని పొంగు :- దీనిలో ఉపిరితిత్తులు దెబ్బతింటాయి. జ్వరం చాల ఎక్కువగా వుంటుంది. శ్వాసము, నిశ్వాసములు చాల ఎక్కువ. చాల అయాసంగా వుంటుంది. ఉపిరితిత్తులను పరీక్షిస్తే చాల వరకు చెడిపోయి. శ్లేష్మంతో నిండి వుంటాయి. దీని వలన ప్రాణహాని కలుగుతుంది.

అసాధారణ పరిస్థితులు : ఈ వ్యాధిలోని అసాధారణ పరిస్థితులు అనేకములున్నప్పటికిని ముఖ్యముగా మూడుగా విభజింపవచ్చు. (1) శ్వాసకోశమునకు సంబంధించినవి; (2) రక్తమునకు సంబంధించినవి; (3) జీర్ణకోశమునకు సంబంధించినవి.

శ్వాసకోశమునకు సంబంధించినవి : స్వరపేటిక కమిలి మాట మారిపోతుంది. ఇది సామాన్యముగ దద్దురు ప్రారంభించెడి సమయమున అరంభిస్తుంది. కమిలిట ఎర్రపై స్వరపేటికపైన కురుపు ఏర్పడుతుంది. కొండనాలుక ఏరుపట్టి స్థూలంగా అవుతుంది. రోజులు గడచినకొలది ఇది తగ్గిపోతుంది.

గాలిగిట్టం కమిలి, ట్రోంకోనిమోనియా లోనికి దింపుతుంది. ఇది చాల ప్రమాదమైన పరిస్థితి దీనివలనే మరణం సంభవించవచ్చు.

ఈ పరిస్థితి నిమోనియా విక్రమములు శ్వాసకోశము మీదికి దాడి పెడలుటవలననే అని ఆధునిక శాస్త్రజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు.

దీనివే శ్వాసకోశంలోనికి ప్రాణవాయువు [illegible] ప్రాణహాని కలుగవచ్చు.

కర్ణములకు సంబంధించినవి : [illegible] చీము కారుతుంది. మధ్య చెవి ఎక్కువగా [illegible] దెబ్బతింటుంది. అందుచేత బధిరత్వము సంభవిస్తుంది.

జీర్ణకోశము : నోరు పూచి, బ్యోతిలాగ ఎర్రపడుతుంది. ఇవి క్రమేణ అభివృద్ధిచెంది పేగులకు వ్యాపిస్తుంది. రోగి దీనిచే బాధపడునప్పుడు చీమియు క్రిం గలేక చాల అవస్థపడతాడు. శ్లేష్మపుపొరపై పుండు ప్రకుతుంది. అతిసారం ఎక్కువగా అవుతుంది. ఈ పరిస్థితి సామాన్యంగా డ్రెప్టొకాకస్ అను విషక్రిమిచే సంభవిస్తుంది. వైద్యుల అభిప్రాయం.

నేత్రములు : కన్ను ఎర్రబడి నీళ్ళుకారుతాయి. సల్లగుడ్డుపై పుండుపడి దృష్టిదోషమునకు కారణభూతమవుతుంది. కీళ్ళవాతం, చర్మరోగం కొన్ని పరిస్థితులలో సంభవించవచ్చు.

వ్యాధి నిర్ణయం:- ఈ క్రింది విషయాలను గ్రహించిన వ్యాధి నిర్ణయించడం సులభం. (1) నోటిలో శ్లేష్మపు పొరపైన నీలి వర్ణపు మచ్చలు (2) ప్రారంభించిన జ్వరము తగ్గి పోయి దద్దురు రాగానే ఎక్కువ తీవ్రముగా వచ్చుట. (3) రోగి వయస్సు.

చికిత్స: రోగనిరోధం:- రోగినన్నిహితులకు వెంటనే, రోగనిరోధం చేయు టీకాలను ఉపయోగించాలి. అట్లు ఉపయోగించిన వ్యాధి రాకపోవచ్చు. వచ్చినను బహు స్వల్పమిలో తగ్గిపోతుంది.

రోగి నివారణ : రోగిని వేరు [illegible] విర్యలు మైన గాలి ప్రసరించు గదిలోనుండాలి. ఆ గది ఉష్ణోగ్రత 60 నుంచి 65 ఫారన్‌హైట్ డిగ్రీలో వుండుట్టు చూడాలి. రోగి వెలుతురు చూడలేడు. కాన రోగి చుంచదువెలుతురుకు ఎదురుగా ఉండకూడదు. పరిశుభ్రమైన దుస్తులనే ధరింపచేయాలి.

ఆహారము : పాలను, రొట్టెను మాత్రమే వాడాలి. పండ్లరసములు కూడ తీసుకొనవచ్చు. బార్లిసీళ్ళు, గ్లూకోజ్ నీళ్ళు మధ్య మధ్య ఇవ్వాలి. నోరు ఎప్పటి కప్పుడు పరిశుభ్రము చేయాలి. విరోచనము బిందిస్తే విరేచనకారి దగు మందులు వాడుటకంటె ఎనిమా చేయడం మంచిది. రోగిని తడి గుడ్డతో రోజుకు రెండుసార్లు తుడవాలి.

స్వరపేటిక, కమిలిపోయిన టింబర్ బిన్ బాయిస్‌తో ఆవిరి పట్టాలి. కన్ను ఎర్రబారితే అర్జిరాల్ కళ్ళల్లో వేయాలి. ట్రోంకో నిమోనియా ప్రారంభించిన వెంటనే తగ్గువరకు పెన్సిలిన్ ఇవ్వాలి. దీనితోటాటు యస్. టి. నిబ్బలుకూడ యివ్వాలి. నోడుహ్రస్తే పొటాషియం క్లోరేట్‌తో పుక్కిలింత పట్టాలి. చెవులలో చీము H_2, O_2 తో శుభ్రపరచి NO_2 బిందువులను వుంచాలి. ప్రతిరోజు రోగిమందమీదబట్టలనుమార్చి శుభ్రమైనబట్టలను మరల వేస్తుండాలి. ఎనిమిదవ రోజువరకుగాని, లాస్టుదవ రోజునకుగాని లైసాల్ స్నానమొంబాయి చాలి.

[illegible] వ్యక్తులు, రోగిని గాలి వెలుతురు [illegible]



రేడియో కవర్లకు డిజైన్

—కడలి సూర్యారావు, విజయవాడ.

గృహిణి-ఆమె బాధ్యతలు

"గృహిణి గృహమిత్యాహు ర్గృహమే గృహిణి దాహ్యతకదా" అని మన పూర్వులు చెప్పారు. గృహాన్ని తీర్చి దిద్దుకొనడం గృహిణి బాధ్యతకదా. కాని మనలో చాలామంది స్త్రీలకు ఇంటిని శుభ్రంగా వుంచుకొనడం తెలియదు. చాలమంది ఎక్కడి సామానుల అక్కడే వదలి చక్కగా ముస్తాబై భర్తతో షికారు బయలుదేరుతారు.

[illegible] ఇంటికి కాని వంటిపురాదు శుభ్రపరచ [illegible] చింపిరి తలలో, మసి [illegible] అలంకరణలు [illegible] అంధ్ర, [illegible] అత్యధికు [illegible] వచ్చారని, [illegible] తెలి[illegible] కోన కలత్తా, రంగూన్ సంఖ్యను వెంచనున్నారని రంగూన్, విశాఖపట్నం ద్రాసు రేవుల మధ్య అవసంగా తిరగగలవని [illegible] నౌకలు కూడా [illegible] స్వదేశానికి [illegible] గిరి నాథన్ [illegible] ఇంటిలోను. ప్రతి స్త్రీ తన [illegible] పరిశుభ్రతకు [illegible] ఇలా పిల్లల విషయంలో [illegible] తీసికొనడం [illegible] అనేక సమస్యలు, పిల్లల పద [illegible] ప్యూనిటీస్‌లోనుగాను [illegible] లను [illegible] కాలం.

[illegible] ఆరోగ్యాలు [illegible] ఇంటి [illegible] ఆరోగ్యాలు [illegible] తెలుస్తుంది. [illegible] ఇంటి [illegible] ఆరోగ్యాలు [illegible] ఇంటి [illegible] ఆరోగ్యాలు [illegible] ఇంటి [illegible] ఆరోగ్యాలు

నోటిఫికేషన్

ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు పట్టణంలో "మద్దులవారి సత్రం" అని పిలవబడే ధర్మాదాయ ఎండోవ్‌మెంట్ పరిపాలన నిర్వహణలో కొన్ని అవకతవకలు వున్నట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి విన్నవించుకొనడం దృష్ట్యా,

మరియు పైన చెప్పబడిన ధర్మాదాయ ఎండోవ్‌మెంటు అక్రమంగా నిర్వహించబడుతోందని ప్రభుత్వం నమ్మడానికి హేతువు వుండడం దృష్ట్యాను,

మరియు పైన చెప్పబడిన ధర్మాదాయ ఎండోవ్‌మెంటు పరిపాలన నిర్వహణ ప్రయోజనం దృష్ట్యా దానికి ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టం, 1951 (1951, చట్టం × 1 ×) అన్ని నిబంధనలను మరియు దానిక్రింద రూపొందించిన రూల్స్‌ను వర్తింప చేయవలసిన అవసరం వున్నదని ప్రభుత్వం సంతృప్తి చెందడం దృష్ట్యాను,

మరియు ఆ చట్టం సెక్షన్ 3, సబ్‌సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాల దృష్ట్యా, పైన పేర్కొన్న ధర్మాదాయ ఎండోవ్‌మెంటుకు పైన ఉదహరించిన చట్టం అన్ని నిబంధనలు మరియు దానిక్రింద రూపొందించిన రూల్స్‌ను వర్తింప జేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సంకల్పించడం దృష్ట్యాను,

ఇప్పుడు, అందుచేత పైన చెప్పబడిన సబ్ సెక్షన్ (1) నిబంధనల రీత్యా, పైన చెప్పబడిన ధర్మాదాయ ఎండోవ్‌మెంటులో ఆసక్తిగల వ్యక్తులు, పైన చెప్పబడిన చట్టాన్ని, దానిక్రింద రూపొందించిన రూల్స్‌ను వర్తింపచేయాలని ప్రతిపాదించే నోటిఫికేషన్ జారీ చేయడానికి ప్రతికూలంగా నోటిఫికేషన్ ప్రచురించిన తేదీనుంచి రెండు నెలలలో కారణాలను చూపించాలని ఇందు మూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఆ తేదీనగాని లేదా ఆ తేదీకి ముందుగాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండవ కార్యదర్శి, హోమ్ (ఎండోవ్‌మెంటు) శాఖ, హైదరాబాద్ వారికి అందిన విజ్ఞాపనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా పరిశీలించగలదు.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఆదేశాను సారం, మరియు ఆయన పేరుతో)

ఎ. ఆర్. గోపాలన్
ప్రభుత్వం డిప్యూటి సెక్రటరి,
హోమ్‌శాఖ.

షెడ్యూల్

(1) మేనేజిమెంటులో వున్న ట్రస్టీ, ట్రస్టు ఆస్తులను బహిరంగ వేలంలో అద్దెకు [illegible] లేదు.

[illegible] వచ్చే సంవత్సరం [illegible] రెండవ [illegible] మొత్తం బిచ్చతంగా [illegible] చేయడానికి డి. సి. బి. [illegible] యిన్ చేయడంలేదు.

(4) ట్రస్టు పేరుతో గుర్తించబడిన బ్యాంకుల అక్కౌంటును ప్రారంభించి, ట్రస్టు నిధులను డిపాజిట్ చేయలేదు.

(5) ఎంక్వైరీ తేదీన ట్రస్టి చేతులలో రు 2,125-69 నయాపైసలు మొత్తం వున్నవి. ఆమోదించబడిన ఏ బ్యాంకులో నైనా [illegible] దీన్ని డిపాజిట్ చేయడంవల్ల వచ్చివుండే [illegible] రెండవ వడ్డీ [illegible] ఆ విధంగా దక్కకుండా జేయ[illegible] [illegible] దీనికిగాను ఆయన అధికారాలను [illegible] చేసినదానిక్రిందకు వస్తుంది. [illegible] వసూలుచేసిన దానికి రసీదులు జారీ [illegible] లేదు.

(7) ట్రస్టు ఆశయాన్ని సక్రమంగాను, క్రమబద్ధంగాను నిర్వహిస్తుండడం జరుగుతుందని సంతృప్తి చెందడానికి పీడింగ్ రిజిష్టర్ నిర్వహించడంలేదు.

(8) వచ్చిన అతిథులను వందనానికి నిర్వహించి, చీటీలు యిచ్చి అన్నదానం చేయడం జరుగుతుందని అతను చెప్పే వాదన అందుకు సంబంధించిన పత్రాల ద్వారా రుజువు పరచలేకపోవడం జరిగింది. పెరిఫికేషన్లు ఆయన తారీఖేసిన చీటీలను చూపించవలసినదిగా అడిగినప్పుడు వాటిని చూపించలేదు.

(9) ఎంక్వయిరీ కోసం ఆయన అకౌంట్స్‌ను సృష్టించాడు.

(10) క్షేత్రంలో అన్నదానం లోపభూయిష్టంవల్ల వంటవాని జీతం మున్నగు వ్యయంగా ఆయన చూపించిన ఖర్చు నిజంకాదు.

ప్రకటన

గుంటూరు జిల్లా దాసట్ల తాలూకా పొన్నూరు పంచాయతీలోని యీ దిగువ పనులు చేయుటకు ది 12—6—64 తేది సాయంత్రము 4.00 గంటలకు సీలుచేసిన కవరు యీ దిగువ సంతకము చేసినవారినే స్వీకరించబడును. పనికు కాంట్రాక్టు ఆ దినమునే సా॥ 4.30 గంటలకు తెరువబడును. తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవలయును.

వ. నెం.	పనిపేరు.	ఎస్టిమేటు మొత్తం.	చెల్లించవలసిన డిపాజిట్టు.
1.	పంచాయతీ ఆఫీసు ఆవరణలో మట్టి లోటుట.	రు. 2,300/-	రు. 115/-
2.	కరణాల వారి వీధినుండి యిటికంపాడు డొంకలో కల్వర్టు వరకుగల రోడ్డుకు మేటలు చేయుట.	రు. 3,800/-	రు. 190/-
3.	యిటికంపాడు రోడ్డులో ద్రాంచి కాల్వకు కల్వర్టు కట్టుట.	రు. 900/-	రు. 45/-
4.	బి. నరసింహం యిల్లు మొదలు కె. శౌరి యింటి వరకుగల రోడ్డుకు మేటలు చేయుట.	రు. 800/-	రు. 40/-

పొన్నూరు,
30—5—64.

(సం.) కె. సోమయ్య, బి.ఏ.,
కార్యనిర్వహణాధికారి.

జవహర్‌లాల్ ఆశయాల సాధనకు దీక్షాయుత కృషి

ఈశాన్య సరిహద్దు ప్రాంతపు ప్రజల శపథం

షిల్లాంగ్, మే 31—

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని వివిధ ప్రదేశాలలో జరిగిన పెక్కు బహిరంగ సభలలో యుగ పురుషుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మృతికి సంతాపం వెలిబుచ్చుతూ ప్రజలు తీర్మానాలు చేశారని నే డిక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

కామెంగ్ సరిహద్దు కేంద్ర స్థానమైన బొందీలాలో కొండజాతి వారితో సహా పెక్కు మంది ప్రజలు పెద్ద సభ జరిపి శ్రీ నెహ్రూ మృతిపట్ల సంతాపం తెలుపుతూ ఆయన కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేస్తూ తీర్మానించారు.

పాషిఘాట్ ప్రాంతంలోని ప్రజలు ఏర్పాటు చేసిన సభలో కొండజాతి ప్రజల సంక్షేమానికి జవహర్‌లాల్ చేసిన అమూల్యమైన సేవను ప్రస్తుతిస్తూ, పలువురు మాట్లాడారు.

నియాంగ్ డివిజన్‌లోని ఆలాంగ్, ట్యూటింగ్ గ్రామాలలో కూడా సంతాపసభలు జరిగాయి.

లోహిత్ డివిజన్ కేంద్రస్థానమైన తేజులో పెద్ద బహిరంగసభ జరిగింది.

జవహర్‌లాల్ నెహ్రూ లక్ష్యాల సాధనకు తాము దీక్షయుత కృషి సాగించగలమని ఈ సభలలో పలువురు కొండజాతి ప్రజలు శపథంచేశారు.

లోహిత్ డివిజన్‌లోని హయులియాంగ్ ప్రాంతపు ప్రజలు, అసీని సబ్ డివిజన్‌లోని ప్రజలు శ్రీ నెహ్రూ ఆత్మశాంతి కోసం ప్రార్థనలు జరిపారు.

సీపాలోని మరి పెక్కు ప్రాంతాలలో కూడా ప్రజల సభలు, సమావేశాలు జరిపి తమ ప్రియతమ నాయకునికి జోహార్లర్పించారు.

నెహ్రూ అస్తమయానికి పాక్ నిర్వాసితుల సంతాపం

రాయచూర్, మే 31—తూర్పు పాకిస్తాన్ నుంచి వలసవచ్చి మునా, కురుద్, నవగాన్, ఖాన్‌పురి శిబిరాలలో నివసిస్తున్నను మాడు 70 వేల మంది నిర్వాసితులు శ్రీ నెహ్రూ అస్తమయానికి తమ సంతాపాన్ని వెలిబుచ్చారు.

ఈ శిబిరాలలో జరిగిన సభలలో వారు సంతాప తీర్మానాలను ఆమోదించారు.

శ్రీ నెహ్రూ నిర్యాణం మానవాళికే తీరని నష్టమని వాటిలో పేర్కొనబడింది.

సర్వోదయ మండలి ఒక [illegible] స్తూ, ప్రపంచ శాంతికి [illegible] వనలేని కృషి చేశారని పేర్కొ[illegible]

కమ్యూనిస్టు పార్టీలో సమైక్య సాధన కృషి

శ్రీ డాంగే విజ్ఞప్తికి అతివాదవర్గం సమాధానం

న్యూఢిల్లీ, మే 31—పార్టీ సమైక్య సాధనకు శ్రీ డాంగే చేసిన విజ్ఞప్తికి భారత కమ్యూనిస్టు పార్టీలోని అతివాద, తటస్థ వర్గాల నాయకులు తమ సమాధానం పంపుతూ, "ఈ విధమైన కృషి హర్షించదగినదే అయినా, సమైక్య సాధనకు మీరు సూచించిన మార్గం మనకు ఏవిధంగాను తోడ్పడబోదని" పేర్కొన్నారు.

అతివాదులు, తటస్థవర్గం నాయకులు శ్రీ డాంగే విజ్ఞప్తికి పంపిన నాలుగు పేజీల సమాధానం నేటి సాయంకాలం పత్రికల వారికి విడుదల చేయబడింది.

పార్టీ ఐక్యతకు మితవాద వర్గంవారు భంగం కలిగిస్తున్నారని ఈ సమాధానంలో ఆరోపించారు.

శ్రీ డాంగేకు పంపిన సమాధానంలో ఇలా పేర్కొనబడింది :

"మీరు, మీ అనుచరులు కొందరు అవలంబిస్తున్న విధానాలవల్ల పార్టీ ఐక్యతకు ముప్పు వాటిల్లినది. ఈ విధానాలను విడనాడకుండా పార్టీ సమైక్యతను సాధించడం అసాధ్యం.

"మీ లేఖనుబట్టి మీరు ఈ విషయంలో ఏమాత్రం కృషి చేయడం లేదని స్పష్టమౌతున్నది. పైగా మీరు మాకు కొన్ని చరతులు విధిస్తున్నారు. ఇది బండిని గుర్రం దగ్గరకు లాగుకొని వచ్చే విధంగా వుంటుంది."

తమ నాలుగు రోజుల సమావేశాన్ని నే డిక్కడ ముగించిన అతివాద నాయకులు జులై మొదటి వారంలో విజయవాడలో తమ వర్గంవారి మహాసభను ఏర్పాటు చేయాలని కూడా నిశ్చయించారు.

న్యూఢిల్లీ, మే 31— పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై చేసిన అవినీతి ఆరోపణల గురించి విచారణ జరుపుతున్న దాస్ కమిషన్ గడువును ఒక నెల వరకు కేంద్ర ప్రభుత్వం పొడిగించింది.

నెహ్రూ నిర్యాణం వార్త విని ఏలూరు కార్మికుని మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, మే 31 — ఏలూరు గాంధీనగరంలో నివసిస్తున్న కోనూరి గంగరాజు అనే జూట్ మిల్లు కార్మికుడు మొన్న 27వ తేదీన శ్రీ నెహ్రూ నిర్యాణం వార్త వినగానే అకస్మాత్తుగా గుండె ఆగిపోయి మరణించాడు.

గంగరాజు అభ్యంగన స్నానం చేస్తున్న సమయంలో ఎవరో వచ్చి నెహ్రూ అస్తమయం వార్త చెప్పారట. ఆ వెంటనే అతడు నేల కూలాడు.

అతని భౌతిక దేహాన్ని ఊరేగింపుతో తీసుకువెళ్లారు. ఈ ఊరేగింపులో పలువురు కాంగ్రెస్‌వారు పాల్గొన్నారు. గంగరాజు కాంగ్రెస్ అభిమాని.

"నయా పైసా"

"పైసా"గా పేరు మార్పు

న్యూఢిల్లీ, మే 31—జూన్ ఒకటవ తేదీ నుంచి దశాంశ నాణాలపై వెనుక వైపున కనపడే "నయాపైసా"అనే మాటలో "నయా" అనే పదం తొలగించివేయబడగలదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ఈ మేరకు నే డిక్కడ ఒక గెజిట్ ప్రకటన వెలువడింది.

రేపటి నుంచి ముద్రించే 50, 25, 10, 5, 2, 1 దశాంశ నాణాలపై "పైసా" అనే పదం మాత్రమే వుంటుంది.

ఈ పైసా నాణాలను మొదటి దఫాగా బొంబాయి, కలకత్తాలోని రిజర్వు బ్యాంకి కార్యాలయాలకు విడుదల చేస్తారు.

తర్వాత క్రమేణ రిజర్వు బ్యాంకి, స్టేట్ బ్యాంకికి చెందిన అన్ని బ్రాంచీలు, వాటికి అనుబంధించిన బ్యాంకులు, ప్రభుత్వ ట్రెజరీలు, సబ్-ట్రెజరీలలో విడుదల చేస్తారు.

కొవ్వలి గ్రామంలో కొట్లాట

17 మందికి గాయాలు

ఏలూరు, మే 31—పంచాయతీ ఎన్నికల సందర్భంలో ఈ నెల 26 వ తేదీన కొవ్వలి గ్రామంలో జరిగిన సంఘర్షణలలో 17 మంది గాయపడ్డారు.

ఈ సందర్భంలో 76 మందిని అరెస్టు చేశారు.

సరిహద్దులో చైనీస్ దళాల కేంద్రీకరణ

ఇంకా కొనసాగుతున్నట్టు శ్రీ చవాన్ ప్రకటన

భారత భూభాగం రక్షణకు ప్రభుత్వం సాధ్యమైన చర్య లన్నిటిని తీసుకొన్నట్టు లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, జూన్ 1 —

భారత సరిహద్దులో చైనీస్ దళాల కేంద్రీకరణ, పాకిస్తాన్ కార్యకలాపాలు ఇంకా కొనసాగుతున్నవని, సరిహద్దుల రక్షణకు ప్రభుత్వం సాధ్యమైన చర్యలన్నింటిని తీసుకొన్నదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో ప్రకటించారు.

విజయనగరం మహారాజా సమారో, తదితరులు అడిగిన ప్రశ్నకు శ్రీ చవాన్ స్పందనమూలకంగా సమాధానమిస్తూ ఇలా పేర్కొన్నారు:

"మన సరిహద్దులలో చైనీస్ దళాల కేంద్రీకరణ కొనసాగుతున్నది, ఇది 1962 నవంబర్‌లో కంటె కూడా ఇప్పుడు మరింత తీవ్రంగా వున్నది. మన సరిహద్దులలో ముఖ్యంగా జమ్మూ,కాశ్మీర్‌లోని అంతర్జాతీయ సరిహద్దు, యుద్ధ విరమణ రేఖపాడవున, అస్సాం, తిపురలోని కొన్ని ప్రాంతాలలో పాకిస్తాన్ కార్యకలాపాలు కూడా కొనసాగుతున్నవి"

నాగవిద్రోహుల సమస్య

మన మంత్రిత్వ శాఖకు సంబంధించినంత వరకు నాగ విద్రోహులను ప్రతిఘటించడానికి సైనిక సర్యలు ఇంతకుముందు వున్నవిధంగానే కొనసాగగలవని శ్రీ చవాన్ చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమక్షంలో కొన్ని అనుబంధ ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ, యుద్ధ విరమణకు సంబంధించిన ప్రశ్నలు విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సంబంధించినవని తెలిపారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, తదితరులు అడిగిన ప్రశ్నలకు రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి.ఆర్. చవాన్ సమాధానంచెబుతూ, నాగవిద్రోహులు ఇటీవల తమ కార్యకలాపాలను విస్తృతం చేశారనడానికి నిదర్శనం లేదని చెప్పారు.

అయితే సౌమ్యులైన నాగ పౌరులను వెదిరించడం, పౌరుల ఆస్తులను దొంగిలించడం, భద్రత దళాలపై అప్పుడప్పుడు కాల్పులు జరపడంవంటి [illegible] నాగ విద్రోహులు కొనసాగిస్తున్నారని అయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో శరణార్థులు పొంది, అక్కడ నుంచి ఆయుధాలను ప్రోగు చేసుకున్న అనంతరం నాగ విద్రోహుల ముఠాలు రెండు రెండుగా నాగభూమి చేరుకున్నవని, మరొక ముఠా కూడా తరలి వస్తున్నట్టు వార్తలు చేరినవని అయన తెలియజేశారు.

ఆయుధ సహాయంపై విదేశాలతో సంప్రతింపులు

ఆయుధ సహాయం విషయమై అమెరికా, రష్యా, ఇతర దేశాలతో సంప్రతింపులు పూర్తి అయినవా? అని నేడు లోకసభలో ఒక సభ్యుడు ప్రశ్నించగా "ఇంకా పూర్తి కాలేదని" రక్షణ మంత్రి సమాధానం చెప్పారు.

సంత్ చవన్‌సింగ్‌పై అవిశ్వాస తీర్మానం

అమృతసర్, జూన్ 1—శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడు సంత్ చవన్‌సింగ్‌కు వ్యతిరేకంగా ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై నేడు ఇక్కడ సమావేశమయ్యే శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ సర్వసభ్య సమావేశంలో ఓటింగ్ జరుగుతుంది.

మాస్టర్ తారాసింగ్ వర్గానికి చెందిన అకాలీ దళం సభ్యులు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ సందర్భంగా ప్రచారం సాగుతున్నట్టు సమాచారం [illegible]

భద్రతా సంఘ సమావేశంలో నెహ్రూకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న ప్రధాన కార్యదర్శి ఉథాంట్, అధ్యక్షుడు రోజర్ సెడో

పార్టీ నాయకుడుగా శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఎన్నికకు విశేషావకాశాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) న్యూఢిల్లీ, మే 31—

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కొత్త నాయకుడుగా శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఎన్నిక కావడం తథ్యమని ఇక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేటి ఉదయం ఇక్కడ సమావేశమైనప్పుడు ఒక్క పండితుకు చెందిన వారుతప్ప మిగతా సభ్యులంతా శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నాయకుడుగా ఎన్నిక కావడంపట్ల సుముఖత్వాన్ని వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది.

ఇంకా అవసరమైన సంప్రతింపులు సాగించిన పిదప ఈ విషయంలో తుది నిర్ణయం తీసుకునే అధికారాన్ని వర్కింగ్ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు ఇచ్చినట్టు తెలియవచ్చింది.

శ్రీ మురార్జీ దేశాయ్ పోటీ జరగాలని పట్టుపట్టే పక్షంలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సుమారు రెండు వందల ఓట్ల మెజారిటీతో ఎన్నిక కాగల అవకాశం వున్నట్టు భావించబడుతున్నది.

కొత్త నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిపించడానికి ఇంకా కృషి జరుగుతున్నది.

నాయకుని ఎన్నిక విషయాన్ని గురించి సమాలోచనలు సాగించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు నేటి సాయంత్రం ఇక్కడ సమావేశమవుతున్నారు.

పార్లమెంటు సభ్యులతో శ్రీ కామరాజ్ సమాలోచనలు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు సుమారు నూరుమంది పార్లమెంటు సభ్యులను, పెక్కుమంది కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులను, రాష్ట్ర ముఖ్యమంత్రులను కలుసుకుని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కొత్త నాయకుని ఎన్నిక విషయంలో వారి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

రేపు శ్రీ కామరాజ్ మరి మూడు వందలమంది పార్లమెంటు సభ్యులను కలుసుకొననున్నారు.

పార్లమెంట్ కాంగ్రెస్ సభ్యులలో తన అవసరమనుకున్న వారిని మాత్రమే కలుసుకొనే అధికారాన్ని వర్కింగ్ కమిటీ శ్రీ కామరాజ్‌కు యిచ్చినా, ఈ విషయంలో తమ అభిప్రాయాలను వెల్లడించదలచిన సభ్యులందరిని కలుసుకొనడానికి శ్రీ కామరాజ్ అంగీకరించారు.

నేడు కాంగ్రెస్ అధ్యక్షుని కలుసుకున్న వారిలో ఎక్కువ మంది బహిరంగంగా నాయకుని ఎన్నికకు పోటీ జరగడంవల్ల తమ వ్యతిరేకతను శ్రీ కామరాజ్‌కు తెలియజేసినట్టు అయనకు సన్నిహితంగా వున్న వర్గాలద్వారా తెలుస్తున్నది.

నెహ్రూకు వారసుడుగా నిర్ణయించబడే వ్యక్తి నెహ్రూ విధానాలను, లక్ష్యాలను బలపరిచేవాడుగా వుండాలన్న అభిప్రాయాన్ని కూడా వారు వ్యక్తం చేశారట.

లోకసభ కమ్యూనిస్టు పక్షం నాయకత్వం

శ్రీ గోపాలన్‌కు అతివాదుల మద్దతు

న్యూఢిల్లీ, జూన్ 1—లోకసభలోని కమ్యూనిస్టు పక్షంలోని అతివాద వర్గానికి చెందిన సభ్యులు నే డిక్కడ సమావేశమై కమ్యూనిస్టు పక్షం నాయకుడుగా శ్రీ ఎ. కె. గోపాలన్‌ను తాము బలపరుస్తున్నట్టు పునరుద్ఘాటించారు.

ఈ సమావేశంలోనే వారు కమ్యూనిస్టు పక్షం కార్యదర్శి పదవినుంచి శ్రీ పి. కె. వాసుదేవన్ నాయర్‌ను తొలగించి, ఆయన స్థానే కార్యదర్శిగా శ్రీ మందల నారాయణ స్వామిని నియమించారు.

ఈ సందర్భంలో [illegible] అమోదిస్తూ శ్రీ [illegible] మెజారిటీతో [illegible]

రష్యా సహాయంతో బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం

ఒప్పందంలో సవరణలు వుండగలవని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 1 —బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి రష్యా సహాయాన్ని పొందే విషయమై కుదుర్చుకునే ఒప్పందంలో అవసరమయిన మార్పులు చేయవచ్చునని కేంద్ర ఉక్కు, భారీఇంజనీరింగు శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో తెలియజేశారు.

బొకారో ఫ్యాక్టరీకి అవసరమైన స్థలాన్ని సేకరించడం జరిగిందని, సర్వే మొదలైన కార్యక్రమాలు కొనసాగుతున్నవని, కార్మిక వాడ నిర్మాణం కూడా ప్రారంభమైనదని అయన చెప్పారు.

ఈ ఫ్యాక్టరీకి సంబంధించిన సాంకేతిక వివరాలపై చర్చించే నిమిత్తం సోవియెట్ నిపుణులు త్వరలో మన దేశానికి రాగలరని భావిస్తున్నామని, సాంకేతిక విషయాల పరిశీలనకు ప్రాజెక్టు నివేదికను రష్యాకు పంపామని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

నెహ్రూ స్మృతి చిహ్నంగా ప్రత్యేక తపాలా బిళ్ళ

న్యూఢిల్లీ, మే 31 — శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ స్మృతి చిహ్నంగా ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

త్వరలో ఈ తపాలా బిళ్ళను విడుదల చేస్తారు.

భూటాన్‌లో ఇండియా వ్యతిరేక ప్రచారం

రహస్యంగా కొన్ని రేడియో కేంద్రాలు పనిచేస్తున్నట్టు లోకసభలో వెల్లడి

వాటిని కనుగొనడంలో తోడ్పడడానికి తాము సంసిద్ధంగా వున్నట్టు శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 1—

భూటాన్‌లో రహస్యంగా పనిచేస్తున్న రేడియో కేంద్రాలను కనుగొనడంలో భూటాన్ ప్రభుత్వానికి తోడ్పడడానికి భారత ప్రభుత్వం సంసిద్ధం కాగలదని నేడు లోకసభలో పోర్టుఫోలియో లేని మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తెలియజేశారు.

ఈ విషయాన్ని గురించి తాము భూటాన్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరపగలమని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ శాస్త్రి తెలిపారు.

ఇండియావల్ల దురభిప్రాయాన్ని కలిగించడానికి కొన్ని ప్రయత్నాలు జరిగినవనడం నిజమేనని, [illegible] రహస్యంగా పనిచేస్తున్న [illegible] జరిపి, తగు [illegible] భూటాన్ ప్రభుత్వం [illegible] పుతున్నదని [illegible] తొలగించవచ్చు. ఇది [illegible] రోజుల వరకు ఇవ్వాలి.

[illegible] వ్యాధి నుంచి [illegible]

ఇండో-పాక్ సమస్యల ఏర్పాటు ప్రతిపాదన

తమకు సమ్మతం కాదని అయూబ్ ప్రకటన

రావల్పిండి, మే 31—

కాశ్మీర్ సమస్యకు పరిష్కార మార్గంగా ఇండియా, పాకిస్తాన్‌ల సమాఖ్య ఏర్పడగల అవకాశాన్ని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు త్రోసిపుచ్చారు.

ఇలాంటి సమాఖ్య ఏర్పాటు ప్రతిపాదనను పాకిస్తాన్ ఎన్నటికి ఆమోదించబోదని, దానివల్ల తుదకు పాకిస్తాన్‌కు ముప్పు వాటిల్లగలదని ఆయన అన్నారు.

డివిజన్ ముస్లింలీగ్ మహాసభకు ఆయన ప్రారంభోత్సవం చేస్తూ, ఇటీవలి చర్చలలో ఈ అభిప్రాయాన్ని తాను షేక్ అబ్దుల్లాకు వివరించినట్టు అయూబ్‌ఖాన్ వెల్లడించాడు.

అయితే ఇండియాతో స్నేహ సంబంధాలు కలిగి వుండాలన్నది పాకిస్తాన్ అభిమతమని, ఈ లక్ష్య సాధనకు తాము ఎంత కృషి అయినా చేయగలమని తాను అబ్దుల్లాతో చెప్పినట్టు అయూబ్ తెలిపాడు.

ఒకసారి సమాఖ్య అనేది ఏర్పడితే దాని అధికారాలు మొదట ఎంత పరిమితంగా వున్నా క్రమంగా అవి విస్తరించగలవని ఆయన అన్నాడు.

ఈ సమాఖ్య రక్షణ విదేశ వ్యవహారాలు, కమ్యూనికేషన్‌లు వంటి వాటికే పరిమితమైనా ఇంకా పెక్కు అంశాలు వాటికింకికి లాగలవన్నారు.

ఇలా సమాఖ్య ఏర్పాటు ప్రతిపాదన ఇండియాకు కూడా ప్రమాదకరమేనని అయూబ్ అన్నారు.

దక్షిణ భారత దేశంలోనివారు, నాగభూమివారు, సిక్కులు ఇతరులు కూడా తమ ప్రాంతాలను ప్రత్యేకమైన విధాగా గుర్తించాలని వత్తిడి చేస్తారని, దీనివల్ల ఇండియా చిన్నాభిన్నం కాగలదని ఆయన అన్నాడు.

పొరుగు దేశాలన్నిటితో స్నేహ సంబంధాలు కలిగివుండాలన్నది పాకిస్తాన్ అభిమతమని అయన చెప్పారు.

ఇందుకు ఉదాహరణంగా ఆయన ఇరాన్, టర్కీ, చైనాలతో తమకు కుదిరిన ఒప్పందాలను ప్రస్తావించాడు.

ఇండియాతో కూడా పాకిస్తాన్ సభ్యమాన తర్వాత సరిహద్దుల గుర్తింపుపై ఒప్పందానికి వచ్చినపదని, అంతకు ముందు జరిగిన అప్పందాలను ఇండియా పాటించనందువల్ల ఇంకా కొన్ని అంశాలు అపరిష్కృతంగా వున్నవని అయూబ్ చెప్పారు:

కాశ్మీర్ సమస్య కూడా శాంతియుతంగా పరిష్కారం కావచ్చునని చెబుతూ అయన పాకిస్తాన్‌తో సత్సంబంధాలుండాలని ఇండియా కోరితే పాకిస్తాన్ అందుకు అనుగుణంగా వ్యవహరించగల దన్నాడు

అయితే షేక్ అబ్దుల్లాతో తాను జరిపిన చర్చలను గురించి అయూబ్ ఇంకేమీ వివరించలేదు.

అబ్దుల్లా దృఢ సంకల్పంగల వ్యక్తి అని వివరితంగా కష్టాలను భరించాడని అయూబ్ అన్నాడు.

ఇండియా-పాకిస్తాన్‌లోని ప్రజలకుగల స్వేచ్ఛ కాశ్మీర్ ప్రజలకు కూడా వుండాలన్నది అబ్దుల్లా అభిప్రాయమని అయూబ్ అన్నాడు.

శ్రీ నందాతో కరణ్‌సింగ్ భేటీ

న్యూఢిల్లీ, జూన్ 1— జమ్మూ, కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ డాక్టర్ కరణ్‌సింగ్ నిన్న ప్రధాని శ్రీ నందాను కలుసుకున్నారు.

నిరాయుధీకరణ సమస్య

శ్రీ కృశ్చెవ్‌తో చర్చలకై హెరాల్డ్ విల్సన్ మాస్కో పయనం

లండన్, జూన్ 1— నిరాయుధీకరణ సమస్యను గురించి, ఇతర ప్రముఖ సమస్యలను గురించి కృశ్చెవ్‌తో చర్చించడానికై బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకులు శ్రీ హెరాల్డ్ విల్సన్ నిన్న ఇక్కడ నుంచి విమానంలో మాస్కో బయలుదేరి వెళ్ళారు.

శ్రీ విల్సన్ లండన్ విమానాశ్రయంలో మాట్లాడుతూ ఇలా అన్నారు :

"ప్రతిపక్షం సంప్రతింపులు జరపడం అయితే ముఖ్యంగా సోవియట్‌యూనియన్‌తో సదా సంబంధాలు ఏర్పరచుకొనడం ముఖ్యమని నేను భావిస్తున్నాను.

"సంవత్సరం క్రితం అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం జరిగిన తర్వాత ఈ మధ్య కాలంలో సోవియెట్ నాయకులు ఏమి భావిస్తున్నారో మేము తెలుసుకొనవచ్చు.

"అణ్వస్త్ర పరీక్షల నిషేధం పాక్షిక ఒప్పందం జరిగినప్పటినుంచి అప్పటిలో వున్న ఉత్సాహం తగ్గినట్టు కనపడుతున్నది. దీనికి నేను కారణంతెలుసుకొన గోరుతున్నాను."

అణ్వస్త్రాల వ్యాప్తిని నిరోధించడానికి ఇంకా కృషి జరగాలని అయన భావించాడు.

శీఘ్రాగ్ర సమావేశాలు తరచుగా జరగాలని శ్రీ విల్సన్ అభిప్రాయం వెలిబుచ్చారు.

భద్రతా సంఘంలోని శాశ్వత సభ్యత్వంకోసం పోటీలన్నీ ఈ సభలో పాల్గొనేటట్టు చేయాలని కూడా అయన సూచించారు.

మాస్కోలో తాను ఎక్కువ ప్రముఖ [illegible] జరగాలన్న ఆగ్నేయాసియా పరిస్థితిని గురించి శ్రీ కృశ్చెవ్‌తో చర్చించవచ్చునని అయన చెప్పారు.

శ్రీ విల్సన్ ఇంకా ఇలా [illegible]

"పది సంవత్సరాల క్రితం ప్రపంచ ఇండో-చైనా ప్రమాదాన్ని ఎదుర్కొన్నప్పుడు శ్రీ నెహ్రూ వ్యక్తిగతంగా కలుగజేసుకొని శాంతిమార్గంవైపు పయనించడంలో తోడ్పడ్డాడు. ఈ విషయంలో మన అందరికీ బాధ్యత కలదని నేను భావిస్తున్నాను.

"బ్రిటన్, సోవియట్ యూనియన్ జెనీవా సహాసభ సహాధ్యక్షులు, పరిస్థితి మీద [illegible] కాకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపైన కలదు".

శ్రీ విల్సన్ గత జూన్ నెలలో [illegible] పరీక్షల నిషేధం పాక్షిక ఒప్పందం కుదరడానికి ముందు ఒకసారి మాస్కో లో శ్రీ కృశ్చెవ్‌ను కలుసుకున్నారు.

గన్నవరం పంచాయతీ

శ్రీ జాస్తి వెంకటేశ్వరరావు అధ్యక్షునిగా ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గన్నవరం, జూన్ 1—గన్నవరం పంచాయితీకి మొత్తం 13 మం

"జాతి రత్నం శ్రీ జవహర్‌లాల్"

పండిట్ నెహ్రూకు గ్రామగ్రామాన ఆంధ్ర ప్రజ జోహార్లు

అతివాద కమ్యూనిస్టుల పత్రాలు

న్యూ ఢిల్లీ, జూన్ 1—కమ్యూనిస్టు పార్టీలో ఒక వర్గంవారు పంచిపెట్టి జాతీయ వ్యతిరేక భావాలుగల అనేక పత్రాలు తమ దృష్టికి వచ్చినట్టు కేంద్ర హోమ్‌శాఖ స్టేట్ మంత్రి శ్రీ బైకోక్‌లాల్ హతీ, శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు వ్రాతపూర్వకంగా తెలియజేసిన జవాబులో వెల్లడించారు.

కమ్యూనిస్టు పార్టీలో అతివాదవర్గం అని చెప్పబడేవారికి జెందిన పత్రాలను వేటినైనా స్వాధీనం చేసుకొన్నారా? అని శ్రీ ఎ. డి. మణి అడిగారు.

పశువుల వేలం నోటీసు

కాకినాడ క్యాటిల్-కం-డైరీ ఫారమునకు సంబంధించిన 84 ముర్రాజాతి గేదెలు, ఒక ఒంగోలు దున్న, మరియు ఒక మాండ్యజాతి గొర్రె 10-6-64 తేదీ ఉదయం 10 గంటలకు కాకినాడ డైరీ ఫారం ఆవరణంలో బహిరంగ వేలం వేయబడును. వేలములో అధికధనమిచ్చినవారు పాటకు ముందు 100/- ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. ధరావత్తు సొమ్ము వేలములో గెలవనందని వారికి తిరిగి యిచ్చివేయబడును.

సూపరింటెండెంటు,
క్యాటిల్-కం-డైరీ ఫారం, కాకినాడ.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

ఆంధ్ర యూనివర్శిటీ వాల్తేర్.

సైంటిఫిక్ మరియు ఫ్రీక్వెన్సీ కన్వర్టర్లో విద్యుద్భక్తి మరియు ట్రాన్సిస్టర్ సర్కిట్లు ఎలక్ట్రిక్ డ్రైవ్స్‌మీద సి.ఎస్. అర్. స్కీములో రు. 325-15-475 రు.-25-575 స్కేలుతో నెలకు 400 రూపాయల స్థిరమీద సీనియర్ రీసెర్చి అసిస్టెంట్ పోస్టు భర్తీకి కోరబడుచున్నవి. కాలం ఒక సంవత్సరం కాలంవరకు పొడిగింపబడును. అయితే ఆ స్కీము పొడిగింపుమీద ఆధారపడి ఉద్యోగంకూడా పొడిగింపబడవచ్చును.

పోటీదారులు: ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీగాని లేక దీనికుమారుగాని లేక ఇంజనీరింగ్‌లో డిప్లమా గాని లేక ఇంజనీరింగ్‌లో డిగ్రీ.

అభ్యర్థులు అర్హత్వాలు క్వాలిఫికేషన్స్, అనుభవము మొదలయిన వివరములతో రిజిస్ట్రార్, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరుకు 20-6-64 న గాని అంతకుముందుగా అందునట్లు దరఖాస్తులు వ్రాసి పంపవచ్చును.

ఎం. వి. రాజగోపాల్,
రిజిస్ట్రార్.

1964.

కెందరు నోటీసు

తణుకు పంచాయతీ

తణుకు పంచాయతీ బస్‌స్టాండు స్థలంలో ఏర్పాటుపడు ఎరిపేకెడు వాటర్ ట్యాంక్‌కు అవసరమైన ఈ దిగువ స్పెసిఫికేషన్ దాబాలు M. S. వాటర్ ట్యాంకులు సప్లయి చేయుటకుగాను సీలువేయ బడిన టెండర్లు తేది 8-6-1964 తేదీని సాయంత్రం 4 గంటల వరకు పంచాయతీ ఆఫీసులో పంచాయతీ స్పెషల్ఆఫీసరుగారిచే తీసుకొనబడి అదే రోజున సాయంత్రం గం. 4.15 లకు తెరవబడును. టెండరుదార్లు దీపాజిట్టు చెల్లించి టెండరు నోటీసులోని షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసు నుండి తెలుసుకొనవలెను.

వివరములు	కావలసిన దీపాజిట్టు నెంబరు	రూ.
3/16" × 1/4" దళసరిగల ప్రెస్సుడు మైల్డు స్టీల్ ప్లేటుతో తయారుచేయబడిన 12'-0 × 5'-6" × 4'-0 వైజున్నా బాయింట్సు 8" × 4" × 18 (అర్. ఎస్) ప్రక్కలు, బాటముగలవి. ఎం. ఎస్. వాటరు ట్యాంకులు. ప్రక్కలు యాంగిలు యినుము గలవి. 1 1/2" × 1/4" పెంటరు 3'-0" డయాగ్నల్ బ్రేసెస్సు, టీ సెక్షన్ లేక చానల్. సెక్షన్ సైజు 1 1/2" × 1/4"	2	300-00

(సం) ఎం. రామ్యులు ప్రశ్నల దర్శన కురిసిం... కార్యనిర్వాహక అధికారి.

విజయవాడలో విద్యుత్ ఘాతంవల్ల ఒకని మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 1 — నేటి తెల్లవారుజామున ఇక్కడ స్టేడియం గ్రౌండ్స్ వద్ద తెగి పోయిన విద్యుత్ తీగతగిలి 50 సంవత్సరాల వయస్సుగల వీరమల్లు తిరుపతి వెంకయ్య అనే కైకలూరు తాయారా ఊటు హరు సివారు నారాయణ పురం (ప్రొద్దుటూరు)వాస్తవ్యుడు అక్కడికక్కడే మరణించాడు.

శ్రీ వెంకయ్య, మరి కొందరు బందువులతోమొన్న ఇక్కడ పున్నమ్మ తోటలో వివాహానికి వచ్చారు. నేటి తెల్లవారుజామున కాలకృత్యాలు తీర్చుకొని తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

విద్యుత్ ఘాతం తగిలి పడిపోయిన వెంకయ్యను లేవదీయడానికని వచ్చిన మరొకరు సృహతప్పి పడిపోయారు.

నిన్నరాత్రి సుమారు తొమ్మిది గంటలప్పుడు పెనుగాలి, వర్షం వచ్చినది. ఈగాలికి విద్యుత్‌తీగ తెగిపోయి వుంటుందని అంటున్నారు. విజయవాడలో విద్యుత్ సరఫరా లైన్లను దాదాపు 80 సంవత్సరాలనాడు వేశారు. ప్రతి 20 సంవత్సరాలకొక పర్యాయం తిరిగి పూర్తిగా కొత్త తీగలను వేయాలట. అయితే కొత్త తీగలు వేయడం మాటవచ్చి వేసిన వాటికి సక్రమంగా మరమ్మత్తులు చేయడం జరగలేదు. ఇటీవల ప్రభుత్వం విజయవాడ మునిసిపాలిటీ నుంచి విద్యుత్ శక్తి సంపజీ వ్యవస్థను స్వీకరించిన పిదప కొంత మేరకు మరమ్మత్తు కార్యక్రమాలను అచటి జరిపారు.

అయితే జరగవలసిన దానితో పోల్చితే ఇది అత్యల్పం అని అంటున్నారు. ఎప్పుడు పెద్దగా గాలి వీచినా విద్యుత్ తీగలు తెగి పడిపోతాయేమోననే భయం కలుగుతుంది.

నిన్నటి గాలివానకు పట్టణంలో దాదాపు వెయ్యి టెలిఫోన్ కనెక్షన్స్ దెబ్బతిన్నవని అంటున్నారు.

శ్రీ మెహబూబ్‌ఖాన్ మృతికి సంతాపం

విజయవాడ, జూన్ 1— శ్రీ మెహబూబ్ ఖాన్‌వంటి ఉత్తమవలన చిత్ర నిర్మాత హఠాత్మరణం చలన చిత్ర రంగానికి తీరని లోటని విజయవాడ సిలింజర్నలిస్టు క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంతాపం ప్రకటించారు.

"భారత్" "అన్" "మదర్ ఇండియా" వంటి ఉత్తమ చిత్రాలను నిర్మించి జాతీయ, అంతర్జాతీయ బహుమతులను చిత్ర సీమలో ఎనలేని యశస్సు నార్జించిన శ్రీ మెహబూబ్‌కు జోహార్లర్పించారు.

పొదుపుత్పత్తి, జంతుశాస్త్రాలలో జూన్‌లో రెండు ప్రత్యేక శిక్షణ కేంద్రాలను నిర్వహించడానికి నిశ్చయించినట్టు న్యూఢిల్లీ వార్త.

ఆచార్య వినోబాభావేతో శ్రీ నెహ్రూ

నెహ్రూ వారసుని నిర్ణయం

ఏకగ్రీవంగా ఎన్నిక చేయాలని శ్రీ వడ్డె శోభనాద్రి విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 1— కోటానుకోట్ల భారతీయుల ప్రియతమ నాయకుడు, విశ్వశాంతి, సౌభాగ్యాలను ఆకాంక్షించే ఆదర్శ మూర్తి శ్రీజవహర్‌లాల్‌నెహ్రూ అస్తమయం భారతీయులను అనాథులుగా చేసిందని, అయితే ఈ విపత్కర సమయంలో జాతీయ నాయకులు ప్రజల విశ్వాసాన్ని చూరగొనే విధంగా ఏకతాటిపై నడచి, నెహ్రూ వారసునిగా ఆయన సమక్షిత ఆశయాలను అకుంఠిత దీక్షలో అనుసరించే కొత్త నాయకుని ఎన్నుకోవాలని రైతుప్రముఖులు శ్రీ వడ్డె శోభనాద్రి నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

స్వర్గీయ శ్రీ నెహ్రూ జాతి పిత మహాత్మా గాంధీ, ఆచార్యవినోబాభావే ప్రబోధాలను శిరోధార్యాలుగా భావించి భారత జాతికి సారథిగా వ్యవహరించి గత 17 సంవత్సరాలుగా మన దేశ కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచంలో ఇనుమడింప చేశారని ఆయన నివాళి అర్పించాడు.

శ్రీ నెహ్రూకు సముచిత స్మృతి చిహ్నంగా అన్ని ప్రభుత్వకార్యాలయాలలోను, ప్రజాసంస్థలకార్యాలయాలలోను ఆచార్య భావే హస్తాలను నెహ్రూ భక్తిపూర్వకంగా అవని తముఖులై హత్తుకొంటున్న ఫొటోను ప్రతిష్ఠించాలని ఆయనసూచించాడు. ఈ ఫోటోలో వ్యక్తమయ్యే భావం గురించి ఆయన పేర్కొంటూ, దానిలో నెహ్రూలోని వినయ విధేయతలు, పెద్దలపట్ల వుండే గౌరవ ప్రపత్తులు, లక్ష్యశుద్ధి ప్రస్ఫుటం అవుతుందని అన్నాడు. ఆ సలక్షణాలు భారతజాతికి మార్గదర్శకం కావాలని ఆయన పేర్కొన్నాడు.

సంతాప సందేశం తరఫున శ్రీ నెహ్రూ నిర్యాణానికి ప్రగాఢసంతాపం ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. సుబ్బారావు తమ సంఘం తరఫున ప్రధానికి నివాళి అర్పించారు.

బందరు

బందరులో అన్ని కార్యాలయాలు, వ్యాపార సంస్థలు, సినిమాహాల్స్, కాఫీ హోటల్స్ మూసివేశారు. థియేటర్లు కూడా నిలివేశారు.

అన్ని జండాలను అవనతంచేసి భవనాలపై నల్లజండాలను ఎగురవేశారు. జిల్లా కాంగ్రెసు కార్యాలయం నుంచి పూరేగింపు జరిపారు. నీటి బస్సులు, కారులు, లారీలు, రిక్షాలు పూరేగింపులో పాల్గొన్నవి.

మునిసిపల్ పార్కులో పెద్ద సంతాప సభ జరిపారు. మున్సిప్సు ప్రార్థన గీతాలు పాడారు. కొందరు సంతాప పద్యాలు చదివారు.

ఏలూరు

వై. ఎం. హెచ్. ఎ. హాలులో సంతాప సభ జరిపారు. అంతకుముందు నెహ్రూ ఫొటోతో పూరేగింపు జరిపారు.

ఏలూరు క్లాత్, యారన్‌మర్చంట్స్ అసోసియేషన్ వారు సమావేశం జరిపి సంతాపం ప్రకటించారు. తమ వ్యాపారాన్ని నిలివేశారు.

భారతీయ జన సంఘం ఏలూరు మండల సమితి కార్యవర్గం సంతాప సభ జరిపారు.

రాజమండ్రి

భారతజాతి ప్రియతమ నాయకుడు పండిత జవహర్‌కు "గీతాంజలి" సభ్యులు స్టుడియో చిత్రకళలో సమావేశమై విచారాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఆత్మశాంతికి మౌనప్రార్థన జరిపారు.

పార్వతీపురం

పార్వతీపురం పౌరుల వర్తక సంఘం ఆధ్వర్యాన జరిగిన సభలో శ్రీ నెహ్రూ అకస్మిక నిర్యాణానికి గాఢ సంతాపం వ్యక్తం చేశారు.

నిడదవోలు

నిడదవోలులో అన్ని దుకాణాలు, హోటళ్ళు, సినిమాలు మూసివేశారు. శ్రీ నెహ్రూ చిత్రాన్ని పూరేగించి, గాంధీ చౌక్ వద్ద సంతాప సభ జరిపారు.

ఆకివీడు సంతాప దినాలయిన 12 రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం గోకింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ నెహ్రూ జీవితచరిత్ర చెప్పడానికి ఏర్పాటు చేశారు. కాఫీ బోర్డు ఉత్పత్తి కేంద్రం కార్యకర్తలు సంతాపం వెల్లడించారు

గొల్లల మామిడాడ

గొల్లల మామిడాడ పంచాయతీ అత్యవసర సమావేశం జరిపి నవ భారత నిర్మాత నిర్యాణానికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానించాడు.

పెద్దాపురం

వీరాభా పేట సేవాసంఘం పండిట్ నెహ్రూ నిర్యాణానికి చింతిస్తూ తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ దుర్వార్త విన్న పౌరులు నిశ్చేష్టులైనారు, దుకాణాలు, కాఫీ హోటళ్ళు మూసివేశారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన పెద్ద పూరేగింపు జరిపారు, సభ జరిపి శ్రీ నెహ్రూకు జోహార్లర్పించారు.

పెదకళ్ళేపల్లి

కృష్ణాజిల్లా పెదకళ్ళేపల్లిలో శ్రీ మదన గోపాలస్వామి ఆలయంవద్ద సంతాపసభ జరిపి ప్రధానికి జోహార్లర్పించారు.

ఉయ్యూరు

ఉయ్యూరు పౌరులు శ్రీ నెహ్రూ మృతి వార్త విని నిశ్చేష్టులైనారు. వర్తక సంఘం పిలుపుపై పట్టణంలో రెండు రోజులు హర్తాళ్ జరిపారు. కిసాన్ హోటల్ జరిపారు.

సేవు పూరు

పట్టణంలో అన్ని దుకాణాలు, సినిమా హాల్స్ మూసివేశారు. సంతాప సూచకంగా పూరేగింపు జరిపారు.

నూజివీడు

నూజివీడులో అన్ని కార్యాలయాలు, బ్యాంకులు, కార్యాలయాలు, సినిమా హాల్స్, కాఫీ హోటళ్ళు మూసివేశారు. నల్లజండాలతో పూరేగింపు జరిపారు. తర్వాత సభ జరిపి స్వర్గీయునకు జోహార్లర్పించారు.

కవుతరం

కమ్యూనిటీ రేడియో కేంద్రం వద్ద చేరిన ప్రజలు శ్రీ నెహ్రూ నిర్యాణం వార్త వినగానే నిర్ఘాంతపోయారు. ప్రజలు అక్కడ నుంచి ఊరేగింపు జరిపి, సంతాపసభ జరిపారు. అంతా దీనంగా ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.

చిలకలూరిపేట

చిలకలూరిపేట నాయీ బ్రాహ్మణ సంఘం 26 వ తేదీన హర్తాళ్ జరిపి సభలో శ్రీ నెహ్రూ ఆత్మశాంతికి ప్రార్థనలు చేశారు.

పేరాల

పేరాల మున్సిపల్ టీవర్స్ సంఘం వారు హర్తాళ్ జరిపారు. సంతాప సమావేశం జరిపి శ్రీ నెహ్రూకు జోహార్లర్పిస్తూ తీర్మానించారు.

బెందాలను సగానికి దించారు. నల్ల బెందాలు, బ్యాడ్జీలు ధరించి మౌనంగా ఊరేగింపు జరిపారు.

చీరాల

చీరాల వాణిజ్య ఉద్యోగుల సంఘంవారు సంతాప సభ జరిపి శ్రీ నెహ్రూ ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థించారు. రెండు నిమిషాలు మౌనంగా నిలబడి భక్త్యంజలి ఘటించారు.

రేపల్లె

రేపల్లె పట్టణ ప్రజలు విషాద వదనాలతో రేడియోల వద్ద గుమికూడారు. పట్టణంలో సంపూర్ణ హర్తాళ్ జరిపారు. శ్రీ నెహ్రూ విగ్రహం వద్ద అన్ని పార్టీల బెందాలను అవనతం చేశారు.

మండల కాంగ్రెసు ఆధ్వర్యాన పూరేగింపు సంతాప సభ జరిపారు.

తెనాలి

శ్రీ నెహ్రూ మరణ వార్త వినగానే పెంటపాడు

భట్టిప్రోలులో అన్ని దుకాణాలు మూసివేశారు. శ్రీ నెహ్రూ చిత్రపటంతో పూరేగింపు జరిపారు. తర్వాత సభ జరిగింది.

కొత్తేరు

తూర్పుగోదావరిజిల్లా కొత్తేరు చేనేత పారిశ్రామిక సంఘం కార్యాలయంలో జరిగిన సంతాప సభలో ప్రియతమ నేతకు శ్రద్ధాంజలి సమర్పించారు.

గోనేడ

పెద్దాపురం తాలూకా గోనేడలో గ్రామ పంచాయతీ అధ్యక్షుని అధ్యక్షతను పౌరులు సంతాప సభ జరిపి భక్త్యంజలి ఘటించారు.

రామచంద్రపురం

రామచంద్రపురంలో అన్ని దుకాణాలను మూసి సంతాపం ప్రకటించారు. జిల్లా పరిషత్ అధ్యక్షుని అధ్యక్షతను సంతాప సభ జరిపి జోహార్లర్పించారు. శ్రీ నెహ్రూ ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థించారు.

దుంగార్పూర్ ప్రభుత్వ మాజీ మంత్రి శ్రీ టి. వి. స్వామి నాయుడుప్రధాని నెహ్రూ నిర్యాణానికి సంతాపం ప్రకటిస్తూ ఒక ప్రకటన చేశారు.

కొయ్యలగూడెం

కొయ్యలగూడెం గాంధి పార్కులో సంతాపసభ జరిపారు. పట్టణంలో అంగట్లు, అన్ని కార్యాలయాలు మూసివేశారు. జంగారెడ్డిగూడెం, గోపాలపురం గ్రామాలలోకూడా పూర్తి హర్తాళ్ జరిపారు.

గవరవరం

గవరవరం పంచాయతీ భవనంలో సంతాపసభ జరిపారు. ప్రధాని నెహ్రూ నిర్యాణానికి గాఢ సంతాపం ప్రకటిస్తూ జాతి నేతకు జోహార్లర్పించారు.

పాలకొల్లు

పాలకొల్లు పురపాలక సంఘం సమావేశమై ప్రధాని నెహ్రూ నిర్యాణానికి సంతాపం ప్రకటిస్తూ ఆయన ఆత్మశాంతికి ప్రార్థన చేశారు.

ప్రముఖ జాతీయ ఉద్యమనేత, శాంతిదూత, పేదల పెన్నిధి అస్తమయానికి ఆంధ్రప్రదేశ్ పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ కాకా జనార్దనరావు తమ సంతాపం వెల్లడించారు.

భీమవరం

భీమవరం మున్సిపాల్టీలో 29 వ తేదీన న్యాయవాదులు ప్రధానికి జోహార్లర్పించారు. జిల్లా మున్సిఫ్ సంతాప సూచకంగా కోర్టును కొంతసేపు వాయిదా వేశారు.

భీమవరంలో 28 వ తేదీన భజనలు, రామనామ సంకీర్తనం, ఊరేగింపు జరిపారు. తర్వాత ప్రకాశం చౌక్‌లో బహిరంగ సభ జరిపారు. పౌరులంతా మౌనంగా నిలబడి శ్రద్ధాంజలి ఘటిల్లారు.

అనకాపల్లి

అనకాపల్లి పట్టణ ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యవర్గం అత్యవసర సమావేశం జరిపి శ్రీ నెహ్రూ అస్తమయానికి ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

రామా లాలానంద సంఘం వారు భారత రత్న నిర్యాణానికి సంతాపం ప్రకటిస్తూ, వారు నెహ్రూకు జోహార్లర్పించారు.

వేమూరు

వేమూరులో అన్నిచోట్ల మూసివేశారు. కాఫీ హోటళ్ళు, రైస్‌మిల్లులు కూడా మూసివేసి సంపూర్ణ హర్తాళ్ జరిపారు.

ధూళిపూడి

ధూళిపూడిలో అన్ని దుకాణాలు మూసివేసి సంపూర్ణ హర్తాళ్ జరిపారు.

న్యాయవాదుల సంతాపం

రేపల్లె న్యాయవాదులు శ్రీ ప్రభల సీతారామశాస్త్రి అధ్యక్షతన సమావేశమై తమ ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

కదిరి

శ్రీ నెహ్రూ మరణవార్త విన్నంతనే కదిరి పట్టణ పౌరులు సంతాప సముద్రంలో మునిగిపోయారు. ప్రభుత్వ కార్యాలయాలు, మిల్లులు, దుకాణాలు మూసివేశారు.

నంద్యాల

భారత జాతిరత్నం, శాంతిదూత శ్రీ నెహ్రూ స్వర్గస్థులయినారనే వార్త తెలిసి పాతంచవే చేరిన వెంటనే నంద్యాల పౌరులు లోక పరితప్త హృదయులయ్యారు.

బెందాలను అవనతం చేశారు. సినిమాలు, హోటళ్ళు, అన్ని వ్యాపార సంస్థలు, అపీసులు మూసివేశారు. పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యాన సంతాప సభ జరిపారు, శ్రీ నెహ్రూ ఆత్మ శాంతికి ప్రార్థనలు జరిపారు.

మంగళగిరి

దుకాణాలు మూసివేశారు. కాఫీ హోటళ్లు, సినిమాలుకూడా మూసివేసి సంపూర్ణ హర్తాళ్ జరిపారు. చేనేత పారిశ్రామికులు సంతాప సభ జరిపారు.

శ్రీ డి. రమాకాంతావు అధ్యక్షత బహిరంగ సభ జరిపి శ్రీ నెహ్రూకు జోహార్లర్పించారు. రెండు నిమిషాలు మౌనంగా నిలబడి శ్రద్ధాంజలి ఘటించారు.

నంద్యాల డివిజన్‌లో పంచాయతీఎన్నికలు

111 పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నిక

నంద్యాల; జూన్ 1—నంద్యాల రెవెన్యూ డివిజన్‌లో గల నంద్యాల, ఆళ్ళగడ్డ, కోయిలకుంట్ల, బనగానపల్లి తాలూకాలలో గల ఏడు బ్లాకులలోని 111 పంచాయతీలకు పోటీ లేకుండా ఎన్నికలు జరిగినవి.

పేరుస్వాములు, కోటపాడు, పెద్దవంతుర్ల, నుంచేనులు, ఎర్రగుడి గ్రామ పంచాయతీలలోని నామినేషన్ వైళ్ళు దొంగిలించబడుటచే అక్కడ ప్రస్తుతం జరుగవున్న ఎన్నికలను వాయిదా వేశారు. జూన్ 10వ తేదీన ఆ పంచాయతీలలో ఎన్నికలు జరుగుతాయి. మిగిలిన 188 పంచాయతీలలో యథావిధిగా ఎన్నికలు జరుగుతాయి.

బండిపాలెం పంచాయతీ

నందిగామ, జూన్ 1—నందిగామ బ్లాకు పరిధిలోని బండిపాలెం పంచాయతీ ఎన్నికలు గత 29 వ తేదీన ప్రశాంతంగా జరిగినవి. సర్పంచ్‌గా శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠి, ఉపసర్పంచ్‌గా శ్రీ పెంపేల హనుమయ్య ఎన్నికైనారు.

తుమ్మలపల్లి సత్యనారాయణ, అరమాన తిరుపతమ్మ, నెమలి రామయ్య, కొమ్మరి పున్నయ్య, హనుమళ్ళపల్లి తిరుపతయ్య, గోరంట్ల పీతమ్మ, తాళ్ళూరి విశ్వనాథంగార్లు సర్వసమ్మతంగా ఎన్నికైనారు.

విజయవాడ ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంస్థ

రంగుల విభాగంలో కార్మికుల సమ్మె

విజయవాడ, జూన్ 1— ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంస్థ ఆధ్వర్యాన ఇక్కడ నిర్వహిస్తున్న ఆర్టరోలు, రంగులు వేసే విభాగంలో కార్మికులు నేడు సమ్మెచేశారు.

అధికవేతనాలను, ఉద్యోగాలను భద్రపరచడం మున్నగు కోర్కెల సాధనకు ఐ.ఎన్.టి.ఎస్.యు.సి. కృష్ణాజిల్లా కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ పాములపాటి నాయకత్వాన కార్మికులు వి.జి. డ్యూబే, వన్నెంరెడ్డి వంటివారి ఆధ్వర్యంలో చేసిన కాల్పుల్లో పట్టికి కార్మికులను భయదానంగా ఆరోపిస్తున్నారు. ఈ వివరాలను

ఖమ్మం జిల్లాలో పంచాయతీఎన్నికలు

ప్రశాంతంగా జరుగుచున్నవని శ్రీ జలగం వెంగళరావు వివరణ

ఖమ్మం, జూన్ 1— ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు మొన్న పత్రికా విలేకరులతో సంభాషిస్తూ జిల్లా అంతటా పంచాయతీ ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా జరుపబడుతున్నాయని, ఇంతవరకు 187 గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయని అన్నారు.

ఈ ఎన్నికలలో గ్రామీణ ప్రజల్లో ఎంతో చైతన్యం గోచరిస్తున్నదని, పోటీలు తప్పని పదేశాలలో కూడా ప్రజలు ప్రశాంత ధోరణిలో వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.

శ్రీ కురిపెళ్ళ జగన్నాథం

స్థానిక వర్తక ప్రముఖులు, వితరణ శీలురు శ్రీ కురిపెళ్ళ జగన్నాథం (వయస్సు 70) గత 28 వ తేదీన ఆకస్మికంగా ఖమ్మంలోని తమ స్వగృహంలో మరణించారు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తెవున్నారు.

వీరి మృతికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోరియా, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కోనా పట్టాభిరామయ్య, శ్రీ మేళచెర్వు వెంకటమార్యాలక్ష్మి నరసింహరావుగారలు సంతాపం ప్రకటించారు.

శ్రీ నెహ్రూకు భారతీయ జర్నలిస్టుల సంఘం శ్రద్ధాంజలి

కలకత్తా, జూన్ 1—భారతీయ జర్నలిస్టుల సంఘం నిన్న ఇక్కడ జరిపిన వార్షిక సమావేశంలో ప్రధాని నెహ్రూ నిర్యాణానికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది.

ఈ సంఘం తీర్మానంచేస్తూ ఇలా పేర్కొన్నది:

"శ్రీ నెహ్రూ నిర్యాణం భారత దేశానికే కాక ప్రపంచంలో శాంతి శక్తులకు తీరని లోటు.

"జర్నలిజంలోని ప్రజాస్వామ్య విధానాలను ప్రవేశ పెట్టడానికి శ్రీ నెహ్రూ చేసిన కృషివల్ల వర్కింగ్ జర్నలిస్టులు ఆయనకు ప్రత్యేకంగా ఋణపడి వున్నారు.

కయి రో, జూన్ 1— ... శ్రీ జవహర్‌లాల్

చికిత్స

...కుముందు వి...
...పంతిణి శ్రీ...

భారత ప్రభుత్వం - స్కాలర్‌షిప్పులు

విదేశాలలో విద్య నభ్యసించే షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడినవారు, సంచారక తెగలు, స్వల్ప సంచారక తెగలు మరియు ఆర్థికంగా వెనుకబడిన ఇతర తరగతులకు చెందిన విద్యార్థులకు 1964—65 సంవత్సరానికి ఈ స్కాలర్‌షిప్పులు మంజూరు చేస్తాడు.

విదేశాలలో విద్యాభ్యాసానికై భారత ప్రభుత్వానికి చెందిన 14 స్కాలర్‌షిప్పులను మాత్రమే పొందడానికి షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, గుర్తింపబడినవారు, సంచారక, స్వల్ప సంచారక తెగలు మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. షెడ్యూరుమైన కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులకు చొప్పున, మరియు నెహ్రూ బడిన (డినోటైఫైడ్) సంచారక, స్వల్పసంచారక తెగలకు చెందిన అభ్యర్థులకు చొప్పున మరియు ఆర్థికంగా వెనుకబడిన ఇతర తరగతుల అభ్యర్థులకు మూడు స్కాలర్‌షిప్పులు మంజూరు చేయబడతాయి. అభ్యర్థులు భారతదేశ పౌరులే లేక ఇండియాలో శాశ్వత నివాస మేర్పరచుకొనే ఉద్దేశంతో పాకిస్తాన్ నుండి వలసవచ్చిన భారతీయులుగాను లేదా భూటాన్, నేపాల్‌లకు సాధారణంగా సంబంధించినవారు, సంచారక మరియు స్వల్ప సంచారక తెగల మరియు ఆర్థికంగా వెనుకబడిన ఇతర తరగతులకు చెందిన అభ్యర్థులలో, తమతో సహా వారి తల్లిదండ్రుల లేక సంరక్షకుల వెనుకటి ఆదాయం రూ. 1000/- మించకుండా వున్న అభ్యర్థులనే ఈ స్కాలర్‌షిప్పులు మంజూరు చేయబడతవి.

నమూనాలు: ఇండియాలో అధ్యయనం చేయడానికి తగు సౌకర్యాలనేవి సర్వకలాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ విద్య, మరియు పరిశోధనలు జరిపే నిమిత్తం. వీనిలో ఇంజనీరింగ్, టెక్నాలజీ, వైద్య శాస్త్రం, వ్యవసాయశాస్త్రం మరియు సైన్సు సబ్జెక్టులకు ప్రాధాన్య మివ్వబడుతుంది.

విద్యాభ్యాసం చేయవలసిన దేశాలు: యునైటెడ్ కింగ్‌డం, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా లేక వనుచితమని భావించిన ఇతర దేశాలు.

అర్హతలు: ప్రథమశ్రేణి (షెడ్యూల్డు తెగలకు ద్వితీయ శ్రేణి) మాస్టర్ డిగ్రీ లేక దానితో సమానమైన విద్యార్హత, లేదా ప్రథమ శ్రేణి (షెడ్యూల్డు తెగలకు ద్వితీయ శ్రేణి) బాచిలర్ డిగ్రీ లేక దానితో సమానమైన విద్యార్హత గల ఇంజనీరింగ్ లేక ఎం.డి., ఎం.ఎస్., (వైద్య శాస్త్రంలోను/సర్జరీలోను) ఎం.ఎస్ సి., లేక వెటెరినరీలోను, పబ్లిక్ హెల్త్, బ్యూబర్‌క్యులోసిస్ మరియు రేడియోలజీలోను పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమాను అభ్యర్థులు కలిగివుండవలెను. ప్రభుత్వం గుర్తించిన అనువర్తితో హౌస్ సర్జన్‌గాను, లేక వైద్య/దంతశాస్త్రాలలో కనీసం మూడేళ్ళ బోధనానుభవం కలిగివుండి మైద్యం/సర్జరీలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను అధ్యయనం చేయదలచిన అభ్యర్థులు ఇంజనీరింగ్ శాఖలలో ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్ హెల్త్‌లలో కనీసం మూడేళ్ళ బోధనానుభవం కలిగివుండి పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సును అభ్యసించదలచినవారికి ఈ స్కాలర్‌షిప్పులు మంజూరు చేయబడతవి. ఇతర విధాలైన విద్యార్హతలు కలిగిన అభ్యర్థుల విషయంలో కేంద్ర మంత్రిత్వశాఖ ఇష్టాఇష్టాలపై అర్హతలు నిర్ణయించబడుతవి.

గమనిక - ఉత్తీర్ణతలో ప్రథమ, ద్వితీయ శ్రేణులు పొందినవారి విషయంలో 60% మార్కులను ప్రథమ శ్రేణి క్రింద, మరియు 50% మార్కులను ద్వితీయ శ్రేణి క్రింద పరిగణిస్తారు.

వయస్సు: 1964 అక్టోబర్ 1 వ తేదీనాటికి 35 సంవత్సరాల వయస్సుకు మించి వుండరాదు.

విద్యాభ్యాస కాలం: అభ్యసించే కోర్సును బట్టి విద్యాభ్యాసకాలం ఒకటి నుంచి మూడేళ్ళ వరకు వుంటుంది.

స్కాలర్‌షిప్పు విలువ: అక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి యూనివర్శిటీలలో ఇప్పటికిస్కాలర్‌షిప్పు రేటు సంవత్సరానికి 500 పౌండ్లు, బ్రిటన్‌లోని ఇతరయూనివర్శిటీలు మరియు విద్యా సంస్థలలో సంవత్సరానికి 450 పౌండ్లు, మరియు అమెరికాలో సంవత్సరానికి 1800 డాలర్లు వున్నది. ఈ స్కాలర్‌షిప్పు విలువతో గ్రంథాల వెల పర్యటనలు, సామగ్రి అలవెన్సు, మరియు పాసేజ్, మరియు యూనివర్శిటీ మరియు పరీక్షరుసుమును ప్రభుత్వమే అయా విద్యాసంస్థలకు నేరుగా చెల్లిస్తుంది.) కలుపుకొని.

దరఖాస్తులు స్వీకరించడానికి 1964 జులై 18 వ తేదీని ఆఖరి తేదీగా నిర్ణయించారు. ఇప్పటికే విదేశాలలో వుంటున్న అభ్యర్థులు ఈ స్కాలర్‌ష

మహాపురుషుని మహాప్రస్థానం: మానవ చరిత్రలో మరపురాని విషాద దృశ్యాలు

పార్లమెంటు భవనం ముందునుంచి విజయ చౌక్ గుండా ఊరేగింపు దృశ్యం

నెహ్రూ భౌతికదేహం వద్ద దుఃఖ నిమగ్నులైన మహిళలు



బ్రహ్మాండమైన జన సముద్రం మధ్యనుంచి త్రోవ చేసుకుని నెహ్రూ భౌతిక కాయాన్ని తీసుకువెడుతున్న దృశ్యం

ఫిలీలా మైదానంలో జరిగిన సంతాప సభలో రాష్ట్రపతి, శ్రీ నందా, శ్రీమతి సిరిమావో, కొసిగిన్, డీన్‌రస్క్, ఢిల్లీ మేయర్ బచిత్తర్ సింగ్

(1) మేనేజిమెంటులో వున్న ట్రస్టీ... అస్తులను బహిరంగ వేలంలో అద్దెకు... లేదు.

సంతాప తీ... జ్వాలలకు ఆహుతి అవుతున్న దృశ్యం



శ్మశాన వాటికలో నెహ్రూ చితా భస్మాన్ని దోగ్రా దళం సైనికులు కావలా కాస్తున్న దృశ్యం

శ్రీ నెహ్రూ ఆదర్శాలే దేశానికి రాచబాట

లాల్‌బహదూర్, కృష్ణమీనన్‌ల ఉద్బోధ

న్యూఢిల్లీ, జూన్ 1—

జాతీయ సమైక్యాన్ని పటిష్ఠం చేయడానికి, ప్రపంచ శాంతి సాధనకు నిరంతరమైన కృషి కొనసాగించడమే శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు భారత ప్రజలు సముచిత రీతిలో సమర్పించే శ్రద్ధాంజలి కాగలదని శ్రీ వి. కె. కృష్ణమీనన్, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో ఉద్బోధించారు.

దేశంనుంచి పేదరికాన్ని తొలగించడం- ఈ లక్ష్య సాధనకోసమే శ్రీ నెహ్రూ విధానాలు రూపొందించ బడినవని. పేదరికం సమస్యే ప్రతివారికి బాధాకరంగా వున్నదని ఈ యిద్దరు నాయకులు చెప్పారు.

ఈ బహిరంగసభను ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు ఏర్పాటు చేసింది.

ఈ బహిరంగ సభలో ఆమోదించిన తీర్మానంలో క్రింది విధంగా వివరించబడింది:

"పారిశ్రామిక ప్రగతిని సాధించిన భారతావనే పండిట్ నెహ్రూకు సముచిత స్మారక చిహ్నం కాగలదు.

"స్వాతంత్ర్యాన్ని సాధించిన దాదిగా శ్రీ నెహ్రూ భారతావని సమున్నత భవితవ్యంపై తాను కన్న స్వప్నాలను వాస్తవం చేయడానికి శక్తివంచనలేకుండా నిరంతర కృషి చేశారు. పండిట్ నెహ్రూ భారతదేశ సమైక్యానికి చిహ్నం. నవ భారత నిర్మాత.

"శ్రీ నెహ్రూ నిర్యాణం దేశానికి తీరని లోటు. ఈ లోటు మరెన్నటికీ భర్తీకాదు"

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మాట్లాడుతూ శ్రీ నెహ్రూ తన నిజాయితీ, చిత్తశుద్ధి, నిరంతర కృషి వీటి ద్వారా దేశంపై ఎక్కువ ప్రభావాన్ని కలిగి వున్నారని, గాంధీజీ జీవించి వున్నకాలంలోనే నెహ్రూ ప్రజా నాయకుడు కావడం స్వల్పమైన విషయం కాదని చెప్పారు.

జాతీయ సమైక్యాన్ని పరిరక్షించడమే కాక దేశంలో పారిశ్రామిక ప్రగతికి పునాది వేయడం జవహర్‌లాల్ నెహ్రూలో గల మహత్తర శక్తికి తార్కాణమని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

ఈ రెండు ప్రధాన లక్ష్యాలను ముందుకు తీసుకొనిపోవడం ప్రతిపౌరుని పరమ కర్తవ్యమని అయన ఉద్బోధించారు.

దేశాన్ని స్వయంసమృద్ధం చేయడానికి కాంగ్రెసు పార్టీ దీక్షయుత కృషి కొనసాగించవలసి వున్నదని, నిరుద్యోగం నుంచి, అకలి నుంచి విముక్తి చేయవలసి వున్నదని, ఇతర దేశాలపై ఎక్కువగా ఆధారపడకుండా మన మీ లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని శ్రీ శాస్త్రి ఉద్బోధించారు.

శ్రీ కృష్ణమీనన్ ప్రసంగం

శ్రీ కృష్ణమీనన్ తన ప్రసంగంలో ఇలా పేర్కొన్నారు :

"శ్రీ నెహ్రూ అస్తమించడంవల్ల మానవాళి యావత్తు లోకసంతప్తమైనది. శ్రీ నెహ్రూ తాను చేపట్టిన విధానాల ద్వారా దేశాన్ని ముందుకు నడిపించారు.

భారతప్రజలను నిద్రనుంచి మేల్కొల్పారు. దేశంలో విభేదాలు అభివృద్ధి విదేశ... అందరూ భారతమాత బిడ్డలే వుండరు. ... చెప్పారు. ... సంకుచిత ... ణంలో ... నియమాలను ... రోజుల వరకు ఇవ్వాలి. ... వ్యాధి నుం...

జాజ్జువరం పంచాయతీ

శ్రీ జన్ను గంగయ్య అధ్యక్షుడుగా ఎన్నిక

జజ్జువరం, జూన్ 1 —కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా జజ్జువరం పంచాయతీ ఎన్నికలు 29 వ తేదీన జరిగినవి. అన్ని సీట్లకు తీవ్రమైన పోటీ జరిగింది.

తొమ్మిది వార్డులకు ఎనిమిది సీట్లు ఒక వర్గానికి వచ్చినవి. శ్రీ జన్ను గంగయ్య అధ్యక్షుడుగాను, శ్రీ కోసూరు అంజయ్య ఉపాధ్యక్షుడు గాను ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

వేలాది ప్రజానీకం రాజఘాట్ సందర్శన

అమరజీవి శ్రీ నెహ్రూకు తుదిఅంజలి

న్యూఢిల్లీ, జూన్ 1—

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నివాస భవనాన్ని, ఆయన భౌతిక దేహానికి అంత్యక్రియలు జరిగిన ప్రదేశాన్ని ప్రజలు ఇంకా తండోపతండాలుగా వచ్చి సందర్శిస్తూ, తమను వీడిపోయిన ప్రియతమ నాయకునికి తుది అంజలి ఘటిస్తున్నారు.

రాజఘాట్‌లో శ్రీ నెహ్రూ భౌతిక దేహానికి అంత్య క్రియలు జరిగిన దోపు మే 29 వ తేదీనుంచి ప్రారంభమైన గురు గ్రంథ సాహెబ్ రామాయణ గ్రంథాలపఠనాన్ని నిన్న సాయంత్రం ముగించారు. ఈ గ్రంథాల పఠనాన్ని వేలాది స్త్రీ పురుషులు, పిల్లలు గత రెండు రోజులుగా విన్నారు.

శ్రీ నెహ్రూ అస్థికలు గల రెండు రాగి కలశాలను ప్రజలు దర్శనమిచ్చేటట్లుగా గత రెండు రోజులు నా ప్రధానమంత్రి గృహ ప్రాంగణంలో అట్టిపెట్టారు.

ఈ అస్థికలను దేశంలోని అన్నిప్రాంతాలకు పంపించే కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు. పవిత్రమైన ఈ అస్థికలను జూన్ ఎనిమిదవ తేదీన అలహాబాద్‌లోని గంగా, యమునా, సరస్వతీనదులు కలసిన త్రివేణీ సంగమంలో నిమజ్జనం చేస్తారు.

వీనిని ప్రత్యేక రైలులో అలహాబాద్ తీసుకువెడతారు. శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ నెహ్రూ కుటుంబ సభ్యులు, రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రభృతులు ఈఅస్థికలను నిమజ్జనం చేయడానికి అలహాబాద్ వెళ్తారు.

అస్థికలుగల రాగి కలశాలను అలహాబాద్ మేయరు పూలమాలలు వేసి స్వీకరిస్తారు అనంతరం ఆ కలశాలను ఊరేగింపుగా త్రివేణీ సంగమం వద్దకు తీసుకునివెడతారు.

ఈ ఊరేగింపు ముందుకు సాగుతున్నప్పుడు శ్రీ నెహ్రూ స్వగృహమైన "ఆనంద భవనం" వద్ద అస్థికల కలశాలను కొద్దిసేపు నిలుపుతారు.

మరికొన్ని అస్థికలుగల కలశాన్ని పంజాబ్ ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ రణబీర్‌సింగ్ నేటి ఉదయం ఇక్కడనుంచి టాపులేని కారులో చండీఘర్ తీసుకుని వెళ్ళారు.

చండీఘర్‌లో ముఖ్యమంత్రి శ్రీప్రతాప్‌సింగ్ కైరాన్ రాష్ట్ర ప్రజల తరఫున శ్రీ నెహ్రూ అస్థికల కలశాన్ని స్వీకరించి ఎనిమిదవ తేదీన పంజాబ్‌లోని నదిలో నిమజ్జనం చేస్తారు.

నిమజ్జన కార్యక్రమం జరిగే వరకు ఈ కలశాన్ని ప్రజల దర్శనార్థం చండీఘర్‌లోని సెంట్రల్ పార్కులో వుంచుతారు.

ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ మే 31 వ తేదీన 70 మైళ్ళ వేగంతో హెలికాప్టర్‌పై న్యూయార్కు నగరానికి వచ్చి ... ప్రజలతో కలసి ... ప్రదేశానికి వెళ్ళారు.

కోటిపల్లి గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

తూర్పు గోదావరి జిల్లా కోటిపల్లి పంచాయతీలో ఈ క్రింద వివరించిన పనులు చేయుటకును, వస్తువులు సరఫరా చేయుటకును సీలువేసిన టెండర్లు కోటిపల్లి పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని, వారి అధికారం పొందిన మరియొకరిచేగాని 10-6-64 తేదీ బుధవారం సాయంత్రం 4 గం. వరకు పంచాయతీ కార్యాలయంలో స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 4-30 గం. కు హాజరైన టెండరుదార్ల సమక్షమందు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళయు కాలమందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరం	ఎస్టిమేటు విలువ	చెల్లించవలసిన ధరావతు
		రు.	రు.
1.	గోదావరి వరదల కాలములో కోటిపల్లి షెర్రీకి లాంచిని సప్లయి చేయుట	—	150
2.	ఫెర్రీ లాంచికి కావలసిన ఆయిల్సు సప్లయి చేయుట	—	50
3.	P. W. D. కాలువగట్టుకు దక్షిణ వైపున పదవలరేవు వీధి నుంచి గన్నివారి సావరం మడుగుబొడ్డి వరకు మెటలు రోడ్డు వేయుట	1,200	60
4	కెట్టిబలిజి సావరం పుంతరోడ్డుకు మెటల్ రోడ్డు వేయుట	1,200	60
5.	గొల్లగూడెంలో ఉన్నవు నైడు కాలువ నిర్మించుట	900	45
6.	సోమేశ్వరం తూర్పుగట్టుకు స్పెషల్ రోడ్డు	650	32.50

(సం) వి. వి. రామరాజు,
ఎక్జిక్యూటివు ఆఫీసరు, 27-5-64.

శ్రీ అక్కమాంబ టెక్స్‌టైల్స్ లిమిటెడ్,
వెంకటరాయపురం, తణుకు,
పశ్చిమ గోదావరి జిల్లా,
ఆంధ్ర ప్రదేశ్.

1956 కంపెనీల చట్టంలోని 154 సెక్షన్ ప్రకారం మెంబర్ల రిజిస్టర్ మరియు కంపెనీకి చెందిన ఇతర వాటా బదిలీ పుస్తకాలను 9-6-1964వ తేదీనుంచి 15-6-1964వ తేదీవరకు (పై రెండు తేదీలతో సహా) మీరు రోజులపాటు మూసివేయనైనది. ఈ ఏడు రోజుల వ్యవధిలో వాటాల బదిలీ రిజిస్టర్ చేయబడదని ఇందుమూలంగా ప్రకటించడమైనది.

(బోర్డువారి ఉత్తర్వు)
శ్రీ అక్కమాంబ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ తరఫున,
ప్రసాద్ & కంపెనీ తరఫున
(సం) ఎం. హరిశ్చంద్రప్రసాద్,
మేనేజింగ్ పార్టనర్, మేనేజింగ్ ఏజంట్స్,
తణుకు, 29-5-1964.

కె. సి. ఛారిటీస్ ఫండ్ లాటరీ

(ఒరిస్సా ప్రభుత్వం అనుమతి పొందినది.)

నోటీసు

డ్రా తేది

కళ్యాణి కాలేజి మేనేజింగ్ ... జరగవలసిన కె. సి. ఛారిటీస్ ఫండ్‌మిలింగరాజు, నిర్ణయించారు. కాపున డ్రా 1... హుర్వారం నాడు జరుగుతుంది. టికెట్ 5-1964. పూర్తి చేయబడిన ప్రి పెయిడ్ ఫారమ్ ముందుగా గాని చేరాలి.

14-6-64 తేదీన జరిగే డ్రాకు విక్రయిస్తే అందులో కలుపబడును.

పెద్ద మొత్తంలో మొదటి 1-6-64 టికెట్ ఒక్కపట్రీకను ... నియా రాకుండా యస్. డి. ... కె. సి. ఛారిటీస్ ... వ్యక్తులకు ఇవ్వవచ్చు. ... రోజుల వరకు ఇవ్వాలి.

వార్తలు.
గణ మన ప్రత్యేకదిల్లీ, జూన్ 1—
... కేంద్రాలను ... తోడ్పడడానికి (40... సభలో పోర్టు ... 6-4లియజేశారు.
వివరణ.
... తిరంజన్‌ను వళవరదుగాన తెలుగులో గంగానే రహస్య ... ఎస్. వెంకిన రన్న అతి ... పాండురంగదుగలనని శ్రీ నాథ్ ... వార్తలనుంగా శ్రీ శాస్త్రి ... వి. వి. ... కుల కొ ... వ్యవహారాలండ్ ... గులో ... లక్ష్మి మీస్యాన్ ... వలు. ... సమా ... వస్తుదొంగ రేటి ... 1.50 ... 5.8 ...

(సం) ... 14-6-1964 తేదీన ... గడ్డ ... పెట్టి ... వయోలిన్ ... 22 ... కేసరపల్లి 19 20 ... మైనది. ... నతి నాయిన్య ... 27 మాత్రం ... నిత్య నృత్యం : ... : 60 ... : 80 ... : 26 29 61 ... భరతనాట్యం ... ఫస్ట్‌ప్రైజ్ : లేదు ... సెకండ్‌ప్రైజ్ : 35 ... థర్డ్‌ప్రైజ్ : లేదు

...ed by K.L.N. P... -2, Editor; N...